బుధవారం 8 నవంబర్ 2023

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

వ్యవసాయం గిట్టుబాటుకాక తీవ్ర సంక్షోభంలో ఉన్న రైతులను ఆదుకోవాలి. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన వారికి తగిన పరిహారం అందించాలి. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతు ఆత్మహత్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. కౌలు రైతులను ఆదుకోవాలి. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేయాలి.

\- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**ఇసుక కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్** 3

**టీవీ 9 పాపం పండే దశకు వచ్చింది**

మహాసేన రాజేష్‌కు టీడీపీ అండగా ఉంటుందన్న లోకేష్ 3

**మిజోరంలో 77.04 శాతం, చత్తీస్‌ఘడ్‌లో 70.87 శాతం పోలింగ్ నమోదు** 14

# కక్ష సాధింపులు.. కేసులపై కేసులు!



2

## రాష్ట్రాన్ని మరో బీహార్ లా మారుస్తున్న జగన్‌రెడ్డి: లోకేష్

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వారిపై తప్పుడు కేసులు
- టీడీపీ కార్యకర్తలపై రాష్ట్రవ్యాప్తంగా 60వేలకు పైగా కేసులు
- జగన్ సర్కారు తప్పుడు కేసులపై న్యాయపోరాటం కొనసాగిస్తాం
- గవర్నర్ రాజ్యాంగాన్ని కాపాడతారని నమ్ముతున్నాం
- భయం మా బయోడేటాలో లేదు.. అడ్డొస్తే తొక్కుకుంటూ పోతాం
- ఓటరు జాబితా అవకతవకలపై నేడు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు
- లోకేష్ నేతృత్వంలో గవర్నర్‌ను కలిసి జగన్ ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులు, కక్ష సాధింపు చర్యలపై ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు

## మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలి

- కేంద్ర ఐటీ మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్‌కు ఎంపీ రామ్మోహన్ నాయుడు లేఖ
- డీప్ ఫేక్ సాంకేతికతతో జరిగే దుష్పరిణామాలపై దృష్టి సారించాలని వినతి

3



దాదాపు 2 గంటల సేపు ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు
ఇంట్లో విశ్రాంతి తీసుకోనున్న చంద్రబాబు 3

## వక్ఫ్ ఆస్తుల దోపిడీకి జగన్ కుట్రలు: షరీఫ్

వక్ఫ్ భూములు కాజేయాలని చూస్తున్న వైసీపీ నేతలకు శిక్షలు తప్పవు

4

## సాగు కుదేలు.. రైతు దిగాలు!

జగన్ పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యం: ఆలపాటి

5

## ఆ డ్రైవర్‌కు సరైన శిక్షణ ఇవ్వలేదు

ఆర్టీసీ బస్టాండులో ప్రమాదంపై దర్యాప్తు బృందం నివేదిక 3

## బాబు ఎలా ఉన్నారు..?

చంద్రబాబు ఆరోగ్యంపై ఆరా తీసిన గవర్నర్.. పావు గంట లోకేష్‌తో ప్రత్యేకంగా చర్చ 2



# రైతు భరోసా కాదు... రైతు దగా

- హామీ ఏడాదికి 13,500.. కానీ ఇస్తున్నది 7,500
- ఒక్కో రైతుకు ఐదేళ్లలో రూ.30 వేల రూపాయల నష్టం
- 28 లక్షల మంది రైతులు,కౌలురైతులకు పూర్తిగా ఎగనామం
- రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ పథకాలు రద్దు
- వడ్డీ రాయితీ పథకాలు నిర్వీర్యం
- పాడి రైతుల నోట్లో గడ్డి
- జగన్‌రెడ్డి పాలనలో దండగగా మారిన వ్యవసాయం

6

గత నాలుగున్నరేళ్ల కాలంలో రైతులను, వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి రైతు భరోసా పేరుతో రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసా పేరుతో రైతులకు పెట్టుబడిసాయం చేస్తున్నా నంటూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఘనంగా చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవానికి జగన్ రెడ్డి రైతులను నిలువునా మోసం చేశారు. ఎన్నికల సమయంలో ఒక్కొ రైతుకు ఏడాదికి ఒకేసారి 13,500 రూపాయలు పెట్టుబడి సాయం కింద ఇస్తానని హామీనిచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదికి 7,500 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అది కూడా మూడు విడతల్లో విడుదల చేస్తున్నారు. ఈ కారణంగా ఐదేళ్ల కాలంలో ఒక్కొ రైతు దాదాపు 30వేల రూపాయలను నష్టపోయారు.

# కక్ష సాధింపులు.. కేసులపై కేసులు!



విజయవాడ: రాష్ట్రవ్యాప్తంగా ప్రజల తరపున పోరాడున్న, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై దొంగ కేసులు పెట్టి వేధిస్తున్న తీరును గవర్నర్‌కు తెలియజేశామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకం, కక్షసాధింపు చర్యలపై మంగళవారం లోకేష్ నేతృత్వంలో టీడీపీ ప్రతినిధి బృందం విజయవాడ రాజ్ భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. అనంతరం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉంది, ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో దక్షిణ భారతదేశంలో ఏపీ మరో బీహార్ లా మారబోతోందని గవర్నర్‌కు దృష్టికి తీసుకెళ్లామన్నారు. జగన్ కు నరనరాన కక్షసాధింపు తప్ప ఏమీ లేదని ఆధారాలతో సహా గవర్నర్‌కు వివరించాం, ప్రతిపక్షంపై ఎలా కక్ష సాధింపునకు పాల్పడుతున్నారో చెప్పాం, సీనియర్ నాయకులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్రను నెలల తరబడి ఎలా జైలుకు పంపించారో వివరించాం,జేసీ ప్రభాకర్‌రెడ్డిపై ఎలా వంద కేసులు పెట్టి వేధిస్తున్నారో తెలియజేశాం.

### టీడీపీ కేడర్ పై 60వేల తప్పుడు కేసులు!

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ సీనియర్ నేతలపై 260 తప్పుడు కేసులు పెట్టిన విషయాన్ని వివరాలతో సహా గవర్నర్‌కు తెలియజేశాం. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, సానుభూతిపరులపై 60వేల కేసులు పెట్టిన విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. నేను యువగళం పాదయాత్ర చేసినపుడు నాపైన, నాయకులపైన, యువగళం వాలంటీర్లు, కార్యకర్తలపైన తప్పుడు కేసులు పెట్టిన విషయాన్ని సవివరంగా తెలియజేశాం. పవన్ కళ్యాణ్ ఆనాడు రాష్ట్రానికి రావాలనుకున్నపుడు ఎలా అడ్డుపడ్డారో తెలియజేశాం. రాష్ట్రంలోని సామాన్య ప్రజలపై కూడా ముఖ్యమంత్రి ఎలా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారో చెప్పాం. బీసీ బాలుడు అమర్‌నాథ్ గౌడ్‌ను ఎలా చంపారో, దళిత యువకుడు శ్యామ్ కుమార్‌ను ఎలా అవమానించారో చెప్పాం, పలమనేరులో పదోతరగతి విద్యార్థిని మిస్బాను వైసీపీ నేత వేధించి ఎలా ఆత్మహత్య చేసుకునేలా చేశారు, ఇంకోవైపు న్యాయవ్యవస్థపై కూడా ఎలా దాడులు చేస్తున్నారో గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉంది, కాపాడతారని ఆశిస్తున్నామని లోకేష్ అన్నారు.

### పార్టీకి వచ్చిన విరాళాలు కూడా అవినీతేనా?

మూడుసార్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబుపై అధారాల్లేక పోయినా, సెక్షన్ 17 ఏ ప్రకారం గవర్నర్ అనుమతి లేకపోయినా దొంగకేసులు పెట్టి ఎలా సతాయించారో, జ్యుడీషియల్ రిమాండ్‌కు ఎలా పంపారో వివరించాం. స్కిల్ కేసులో తొలుత రూ.3వేల కోట్లు అవినీతి అన్నారు, తర్వాత రూ.370 కోట్లు అన్నారు,



ఇప్పుడు రూ.27 కోట్లు అంటున్నారు. అది కూడా పార్టీ ఖాతాలో పడ్డాయని చెప్పి ఎలా ఇబ్బంది పెట్టారో చూశాం. సామాన్య ప్రజలకు ముఖ్యమంత్రి సైకో అని అర్థమైంది, ఏ తప్పు చేయని చంద్రబాబుపై చివరకు 27కోట్లు పార్టీ అకౌంట్‌కు వచ్చిందని ఆరోపణలు చేస్తున్నారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిపై 27 కోట్లు అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తారు, అది కూడా పార్టీకి వచ్చిన విరాళాల గురించి. ఎవరైనా వింటే నవ్విపోరా? 2014నుంచి వైసీపీ ఎకౌంట్ లోకి 150కోట్లు ఎలా వచ్చాయి.. మరి దీనికేవ సమాధానం చెబుతారని లోకేష్ ప్రశ్నించారు.

### తప్పుడు కేసులపై న్యాయపోరాటం చేస్తాం!

అవినీతి నిరోధక చట్టం 17ఏ కి 2018లో సవరణ వచ్చింది, చంద్రబాబుపై కేసు విషయంలో గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉండగా తీసుకోలేదని చెప్పాం. వివరాలన్నీ తెప్పించుకుంటామని గవర్నర్ చెప్పారు. భయం మా బయోడేటాలో లేదు... పోరాటమే, అడ్డొస్తే తొక్కుకుంటూ పోతాం. చంద్రబాబు మధ్యంతర బెయిల్ పై ఉన్నారు, 10వ తేదీ నుంచి రెగ్యులర్ బెయిల్ పై విచారణ ఉంది. వచ్చే తీర్పులను బట్టి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. ఈ ప్రభుత్వంలో దొంగ కేసులు పెట్టడం అనివార్యం, రాష్టస్థాయి నుంచి గ్రామ కార్యకర్త వరకు కేసులు పెడుతున్నారు. న్యాయ పోరాటం చేస్తాం.టీడీపీ కార్యకర్తలకు న్యాయ సహాయం అందిస్తున్నాం,కార్యకర్తలను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది, కాపాడుకుంటాం. నేను, అచ్చెన్నాయుడు వ్యక్తిగతంగా చూస్తున్నామని లోకేష్ తెలిపారు.

### నేడు ఎన్నికల కమిషన్‌ను కలుస్తాం!

రాష్ట్రంలో ఓటర్ల జాబితా అవతకతవకలపై బుధవారం టీడీపీ బృందం ఎన్నికల కమిషన్‌ను కలుస్తుంది, ఓటర్ల జాబితాలో అధికార వైసీపీ పాల్పడుతున్న అక్రమాలపై లేఖలు ఇస్తాం, తప్పుల తడక ఓటరు జాబితాలపై ఫిర్యాదు చేస్తాం. దొంగఓట్లపై మేం పోరాడతాం. ఢిల్లీకి కూడా వెళ్లి పోరాటం కొనసాగిస్తాం. ముఖ్యమంత్రి ఫోటోతో కూడా దొంగఓటు ఉంది, సీఎం 38 కేసుల్లో దొంగ, 10 సంవత్సరాలుగా బెయిల్‌పై తిరుగుతున్న దొంగ. సొంత బాబాయిని లేపేసిన వ్యక్తి జగన్. అవినాష్‌రెడ్డిని కాపాడటానికి సీబీఐని ఏపీకి రానీయకుండా చేశారు. ఒక దొంగ నుంచి మంచి పరిపాలన ఎలా ఆశిస్తాం? జగన్‌పై 38 కేసులు ఉన్నాయి, 11 సీబీఐ, 7 ఈడీ కేసులు ఉన్నాయి. పదేళ్లుగా బెయిల్‌పై తిరుగుతున్నాడు, ఏ తప్పు చేయని చంద్రబాబును 38 కేసులున్న వ్యక్తి 53రోజులు జైలులో ఉంచాడు, అందుకే రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని అంటున్నాం. 2019నుంచి రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని లోకేష్ విమర్శించారు.

### నాయకులంతా ప్రజల్లోనే ఉన్నాం!

ఎన్ని అడ్డంకులు సృష్టించినా టీడీపీ నాయకులందరం ప్రజల్లోనే ఉన్నాం, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీపై ఇంటింటికీ తిరుగుతున్నాం, ప్రతిపక్షనేతలపై జరుగుతున్న దాడులను కూడా ప్రజలకు తెలియజేస్తున్నాం. టీడీపీ-జనసేన అధికారంలోకి వచ్చాక ఏం చేస్తామో చెబుతున్నాం.జేఏసీ మీటింగ్‌లో కూడా టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలను జనసేనకు వివరించాం. చాలా బాగుతున్నాయని అన్నారు, పవన్ కొన్ని అదనంగా సూచించారు. వాటిపై జేఏసీ మీటింగ్‌లో చర్చిస్తున్నాం. రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉంది, రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది, పశ్చిమప్రాంతంలో తాగునీటికి కటకటలాడుతున్నారు, దీనిపై ఉద్యమం చేయాలని నిర్ణయించుకున్నామని లోకేష్ తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీమంత్రులు కొల్లు రవీంద్ర, పీతల సుజాత, ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తదితరులు ఉన్నారు.

# బాబు ఎలా ఉన్నారు..?

**చంద్రబాబు ఆరోగ్యంపై ఆరా తీసిన గవర్నర్..**

**పావు గంట లోకేష్‌తో ప్రత్యేకంగా చర్చ**

విజయవాడ: టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు ఆరోగ్యం గురించి ఆయన తనయుడు లోకేష్ వద్ద రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆరా తీశారు. చంద్రబాబు అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో అరెస్టయ్యి 52 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉండి అనారోగ్య కారణాల రీత్యా మధ్యంతర బెయిల్‌పై బయటికొచ్చి హైదరాబాద్‌లోని ప్రముఖ ఆస్పత్రులైన ఏఐజీ, ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటున్నారు. మంగళవారం కుడి కంటికి కాటరాక్ట్ ఆపరేషన్ కూడా విజయవంతంగా జరిగింది. మరోవైపు.. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో టీడీపీ బృందం భేటీ అయ్యింది. సుమారు గంటపాటు జరిగిన ఈ భేటీలో ఏపీలో జరుగుతున్న పరిణామాలు, జగన్ సర్కార్ చేపడుతున్న కక్షపూరిత కార్యక్రమాల గురించి నిశితంగా గవర్నర్‌కు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల



నరేంద్ర, పీతల సుజాత, అశోక్‌బాబు వివరించారు. అనంతరం.. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు ఉండకూడదన్న లక్ష్యంతో జగన్ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారంటూ.. చంద్రబాబుపై ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసుల గురించి ఆధారాలతో సహా గవర్నర్‌కు వివరించారు.

ఈ భేటీలో భాగంగా చంద్రబాబు ఆరోగ్యం గురించి ప్రస్తావన వచ్చింది. చంద్రబాబు ఎలా ఉన్నారు..? బాబు ఆరోగ్యం ఎలా ఉంది..? అని నారా లోకేష్‌ను అడిగి తెలుసుకున్నారు. బాబు కోలుకుంటున్నారని లోకేష్, అయన బృందం వివరించింది. టీడీపీ నేతలు చెప్పిన విషయాలన్నింటినీ గవర్నర్ ఆసక్తిగా విన్నారు. నవ్వుతూనే అన్ని విషయాలను అబ్దుల్ నజీర్ విన్నారు. అనంతరం నారా లోకేష్‌తో పావు గంటపాటు ప్రత్యేకంగా గవర్నర్ మాట్లాడారు. అయితే ఏం చర్చించారన్న విషయం బయటికి రాలేదు. ఈ చర్చ తర్వాత లోకేష్ కోరిక మేరిక తన ఛాంబర్‌కు గవర్నర్ తీసుకెళ్లారు. ఈ భేటీ తర్వాత లోకేష్, అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు, చేస్తోన్న సామాజిక అన్యాయంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని చెప్పారు.

## జోకర్ జోగి ఓవర్ యాక్షన్!

**మంత్రి జోగి రమేష్‌కి అయ్యన్నపాత్రుడు స్ట్రాంగ్ కౌంటర్**

అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై మంత్రి జోగి రమేష్ చేసిన విమర్శల ను మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఎక్స్ వేదికగా గట్టిగా తిప్పి కొట్టారు. ఓవర్ యాక్షన్ ఎందుకు జోకర్ జోగి? విషయం లేక ప్రజల గుండెల్లో గుండుసున్నా గా మిగిలింది జగన్. ప్రజల పక్షాన నిలబడి హీరో అయ్యింది లోకేష్. జగన్ టెన్త్ పేపర్లు కొట్టేసి డిగ్రీ లో ఫెయిల్ అయ్యాడు.. లోకేష్ స్టాన్ ఫోర్డ్‌లో ఎంబీఏ చేశాడు. జగన్‌కి జైల్ మేట్స్ ఉంటే లోకేష్‌కి క్లాస్ మేట్స్ ఉన్నారు. లోకేష్ ది కాలేజ్ లైఫ్..జగన్ ది జైల్ లైఫ్. జోకర్ జోగి.. మా వాడు మంత్రిగా పనిచేసిన రెండున్నర ఏళ్లలో 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్డు తో పాటు అనేక కార్యక్రమాలు చేశాడు. మీ వాడు ఏమి పీకాడో చెప్పే దమ్ముందా? నీకో ఓపెన్ ఛాలెంజ్.. టైం అండ్ డేట్ నువ్వు ఫిక్స్ చెయ్యి. ఎవరు హీరోనో, ఎవరు జీరోనో తేల్చుకుందాం. 38 కేసులు తలమీద పెట్టుకుని, లక్ష కోట్ల అవినీతి చేసిన జగన్ గురించి గొప్పలు చెప్పడం మాని దమ్ముంటే చంద్రబాబు ఒక్క రూపాయి అవినీతికి పాల్పడ్డారు అని అధారం చూపించు అని జోగి రమేష్‌కు అయ్యన్నపాత్రుడు సవాల్ విసిరారు.

చైతన్యరథం

## పూర్తయిన చంద్రబాబు కంటి ఆపరేషన్

హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబుకు హైదరాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పూర్తయింది. ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు ఆయనకు విజయవంతంగా క్యాటరాక్ట్ ఆపరేషన్ ను నిర్వహించారు. ఈ ఆపరేషన్ దాదాపు 2 గంటల సేపు కొనసాగింది. శస్త్ర చికిత్స ముగిసిన వెంటనే ఆయన జూబ్లీహిల్స్ లోని తన నివాసానికి బయల్దేరారు. ఇంటికి చేరుకున్న తర్వాత ఆయన పూర్తిగా విశ్రాంతి తీసుకోనున్నారు. మరోవైపు చంద్రబాబును చూసేందుకు పెద్ద సంఖ్యలో టీడీపీ అభిమానులు ఆసుపత్రికి వచ్చారు. చంద్రబాబు కంటి ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల టీడీపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్‌పై
## విచారణ ఈ నెల 22కి వాయిదా
### అప్పటి వరకు చంద్రబాబును అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశాలు

అమరావతి: రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ ఆర్) కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 22కి వాయిదా వేసింది. అప్పటి వరకు చంద్రబాబును అరెస్ట్ చేయకూడదని సీఐడీని ఆదేశించింది. మరోవైపు వాదనల సందర్భంగా ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ... స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు మధ్యంతర బెయిల్ పై ఉన్నారని... ఆ గడువు ముగిసేంత వరకు ఆయనను అరెస్ట్ చేయబోమని కోర్టుకు తెలిపారు. మధ్యంతర బెయిల్ స్ఫూర్తిని కొనసాగిస్తామని చెప్పారు. బాబుపై తొందరపాటు చర్యలు తీసుకోబోమని తెలిపారు. ఆయన స్టేట్మెంట్‌ను రికార్డ్ చేసిన హైకోర్టు... అరెస్ట్ చేయవద్దని ఆదేశిస్తూ తదుపరి విచారణను 22కి వాయిదా వేసింది.

### రేపు సుప్రీంలో ఫైబర్ నెట్ కేసులో
## చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ

న్యూఢిల్లీ: ఫైబర్‌నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 9న సుప్రీం కోర్టులో విచారణ జరుగనుంది. ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేయటంతో చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈనెల 9న కోర్ట్ నెంబర్ 6లో 11వ నెంబర్‌గా చంద్రబాబు కేసు లిస్ట్ అయ్యింది. చంద్రబాబు ఫైబర్ నెట్ ముందస్తు బెయిల్ కేసును జస్టిస్ అనిరుద్ధ్ బోస్,జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం విచారించనుంది.

# మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలి

### కేంద్ర ఐటీ మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్‌కు ఎంపీ రామ్మోహన్ నాయుడు లేఖ
### డీప్ ఫేక్ సాంకేతికతతో జరిగే దుష్పరిణామాలపై దృష్టి సారించాలని వినతి



శ్రీకాకుళం: అధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంటర్నెట్‌ను ఊపేస్తున్న నేటి తరుణంలో మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీకాకుళం టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు.డీప్ ఫేక్ టెక్నాలజీతో సృష్టించిన ప్రముఖ హీరోయిన్ రష్మిక మందన మార్ఫింగ్ వీడియో ఇటీవల ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారిన నేపథ్యంలో కేంద్ర సాంకేతిక శాఖామంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్‌కు రామ్మోహన్‌నాయుడు మంగళవారం లేఖ రాశారు. ప్రపంచవ్యాప్తంగా అత్యాధునిక సాంకేతికతలో వస్తున్న నూతన ఆవిష్కరణలను ఆహ్వానించాల్సి ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే.. అది సవ్యమైన రీతిలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డీప్ ఫేక్ టెక్నాలజీపై ఆయన స్పందిస్తూ ఇందులో... ప్రముఖ హీరోయిన్ రష్మిక మందన మార్ఫింగ్ వీడియో ఉదంతాన్ని ప్రస్తావించారు. డీప్ ఫేక్ టెక్నాలజీతో మానవ ప్రమేయం లేకుండానే అసాంఘిక కార్యకలాపాలకు తెరదీయవచ్చని పేర్కొన్నారు. సినీ నటి ఘటనే దేశంలో సామాన్య యువతికి ఎదురైతే.. ఆమె భవిష్యత్, కుటుంబం పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు. విపరీత సౌలభ్యం అనేది అటు మన ఇంటి ఆడబిడ్డల ఆత్మగౌరవంతో పాటు దేశ భద్రతకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఎత్తి చూపారు. పెరుగుతున్న సాంకేతికత అనేది ఉత్పాదనలో అదనపుబలంగా ఉండాలి తప్పించి.. మానవ సంబంధాలకు ప్రమాదం కలిగించే విధంగా ఉండకూడదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని, దేశంలో డీపీ ఫేక్ సాంకేతికత ఇష్టానురీతి వినియోగం, నియంత్రణపై నిపుణులైన వారితో పునఃపరిశీలించాలని రామ్మోహన్‌నాయుడు కోరారు.

# ఆ డ్రైవర్‌కు సరైన శిక్షణ ఇవ్వలేదు

### ఆర్టీసీ బస్టాండులో ప్రమాదంపై దర్యాప్తు బృందం నివేదిక

విజయవాడ: పండిట్ నెహ్రూ ఆర్టీసీ బస్టాండులో ముగ్గురు మృతికి కారణమైన బస్సు ప్రమాదంపై దర్యాప్తు కమిటీ నివేదిక సమర్పించింది. డ్రైవర్‌కు సరైన శిక్షణ ఇవ్వకుండానే బస్సు అప్పగించినట్లు రవాణాశాఖ అధికారుల దర్యాప్తు కమిటీ తేల్చింది.బస్సులోని ఆటోమేటిక్ గేర్ సిస్టమ్‌పై డ్రైవర్‌కు సరిగా అవగాహన లేదని, అందువల్లనే ప్రమాదం జరిగిందని దర్యాప్తు బృందం తేల్చింది. ఈ మేరకు దర్యాప్తు బృందం...రవాణా, ఆర్టీసీ ఉన్నతాధికారులకు నివేదిక అందజేసింది. దర్యాప్తు బృందం నివేదికలోని అంశాలపై ఉన్నతాధికారులతో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు సమీక్ష నిర్వహించారు. సోమవారం ఉదయం అదుపు తప్పిన మెట్రోలగ్జరీ ఏసీ బస్సు ప్లాట్‌ఫాంపైకి దూసుకెళ్లి రెప్పపాటులో బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పో యారు. ఆటో నగర్ డిపోకు చెందిన బస్సును డ్రైవర్ ప్రకాశం రివర్స్‌చేసేందుకు ప్రయత్నించగా ఒక్క ఉదుటున అడుగు ఎత్తు ఉన్న ప్లాట్‌ఫాంపైకి దూసుకెళ్లింది.ఈ క్రమంలో ప్లాట్‌ఫాంపై ఉన్న బాపట్ల జిల్లా చీరాలకు చెందిన మోటాని కుమారి(45), గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరానికి చెందిన చిన్నారి కాటి అయాన్ అలియాస్ చెర్రీ(7 నెలలు), గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం రావిపాడు కు చెందిన బుకింగ్ క్లర్క్ వై.వీరయ్య(21)ల పైకి ఎక్కి నిలిచిపోయింది. వారు బస్సును గమనించి తేరుకునేలోపే చక్రాల కిందపడి, నలిగి ప్రాణాలు కోల్పోయారు.

**ముగ్గురు సస్పెన్షన్**

విజయవాడ బస్టాండ్ ప్రమాద ఘటన బాధ్యులపై ఆర్టీసీ చర్యలు తీసుకుంది. ఆర్టీసీ అధికారుల కమిటీ నివేదిక సిఫార్సు మేరకు చర్యలు తీసుకున్నారు. బస్సు డ్రైవర్ ప్రకాశం, డిపో మేనేజర్, అసిస్టెంట్ డిపో మేనేజర్లపై సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇలాఉంటే బస్సు డ్రైవర్‌పై కృష్ణ లవక పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ప్రమాదానికి కారణమయ్యారంటూ కేసే నమోదు చేశారు.

# టీవీ 9 పాపం పండే దశకు వచ్చింది

### మహాసేన రాజేష్‌కు టీడీపీ అండగా ఉంటుందన్న లోకేష్

అమరావతి: టీవీ 9పాపం పండే దశకు వచ్చిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. అయ్యో.. ఒకప్పుడు టీవీ9 పైన కేసులు పెట్టే వారు. ఇప్పుడు టీవీ9 కేసులు పెట్టే పరిస్థితికి దిగజారిందా అని మంగళవారం ఒక ప్రకటనలో లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మెరుగైన సమాజం కోసం అంటూనే ప్యాకేజీల కోసం ప్రతిపక్షాలపై మొరుగుతున్న టీవీ 9ని టీడీపీ అధికార ప్రతినిధి రాజేష్ మహాసేన ఎండగట్టారు. దానికే కేసులుపెడితే మీరు చేస్తున్న విషప్రచారంపై మేము కేసులు పెట్టడం మొదలు పెడితే.. వాయిదాలకి హాజరు కావడానికి మీ జీవితకాలం సరిపోదు. ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి... మీ చీకటి బతుకులు ఎండగడుతూనే ఉంటాం. రాజేష్‌కి అండగా టీడీపీ కుటుంబం ఉంటుంది. సంస్థలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించినందుకు గతంలో టీవీ 9లో పని చేసి మానేసిన ఉద్యోగులపై కేసులు పెట్టారు.. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీల నేతలపై కేసులు పెడుతున్నారు.. పాపం పండే దశకు వచ్చింది..మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని లోకేష్ హెచ్చరించారు.

## మేమూ కేసులు పెట్టగలం: ఎం ఎస్ రాజు

అమరావతి: టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేష్‌పై కేసుపెట్టిన టీవీ 9 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ రజనీకాంత్ తీరుపై టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. మహాసేన రాజేష్‌పై సైబర్ క్రైమ్ పోలీసులకి ఫిర్యాదు ఇచ్చారట! మీ జ్ఞానంతో దిశ పోలీసులకి ఫిర్యాదు చేయలేదు సంతోషం. టీడీపీ పైన నువ్వు,నీ ఛానల్ చేసిన విషప్రచారంపై మేము ఫిర్యాదులు ఇస్తే.. వాయిదాలకి హాజరు కావడానికి నీ జీవితకాలం సరిపోదు. నీ తప్పులు మేము ఎత్తి చూపడం మొదలుపెడితే ఇన్సులిన్ డోసూ వర్కవుట్ అవ్వదు. నువ్వు మా తెలుగుదేశం జోలికి వచ్చావు. మా లీడర్లు, కేడర్ని కెలుకుతూ ఉన్నావు. మహాసేన రాజేష్ పై కేసులు బనాయించి అరెస్ట్ చేయించాలని చూస్తున్నావు. నువ్వు ప్రజల కోసం పోరాడుతున్న తెలుగుదేశంపైకి వస్తున్నావు. అంటే మీ యజమాని లాగే ప్రజలపై దండయాత్ర చేస్తున్నావు. మేము రెడీ. నీ ఆటో స్పై, పోస్కో అజ్ఞానం..నీ అవినీతిపై మేమూ కేసులు పెడతాం. కాసుకో అని రాజు హెచ్చరించారు.

# ఇసుక కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్

### టీడీపీ హయాంలో ఉచితంగా ఇసుక సరఫరా
### తవ్వకం, రవాణా ఖర్చులను పెట్టుకున్న ప్రజలు
### ప్రభుత్వానికి రూ.1,300 కోట్ల నష్టం వాటిల్లిందంటూ చంద్రబాబుపై కేసు
### నేడు విచారణకు వచ్చే అవకాశం




అమరావతి: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఉచిత ఇసుక విధానంపై సీఐడీ నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ కోసం టీడీపీ అదినేత చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. చంద్రబాబుపై ఏపీ ప్రభుత్వం వరుసగా వివిధ కేసులు నమోదు చేస్తోంది. తాజాగా ఆయనపై ఇసుక కేసును కూడా నమోదు చేసింది. టీడీపీ హయాంలో ఇసుకను ఉచితంగా ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి రూ. 1,300 కోట్ల నష్టం వాటిల్లిందని సీఐడీ పేర్కొంది. ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి పీతల సుజాత, ఏ2గా చంద్రబాబు, ఏ3గా చింతమనేని ప్రభాకర్, ఏ4గా దేవినేని ఉమా పేర్లను చేర్చింది. ఈ నేపథ్యంలో, ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో చంద్రబాబు పిటిషన్ వేశారు. విధానపరమైన నిర్ణయాలను తప్పుపడుతున్నారని పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆధారాలు లేని కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పిటిషన్ బుధవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఇసుకను ఉచితంగా సరఫరా చేశారు. తవ్వకం, రవాణా ఖర్చులను మాత్రం ప్రజలు భరించారు. దీంతో, ఒక ట్రక్కు ఇసుక కేవలం రూ. 2 వేలకే ప్రజలకు చేరింది. ఇసుకను ఉచితంగా ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి రూ. 1,300 కోట్ల నష్టం వాటిల్లిందని ఆరోపిస్తూ, ఇసుక పాలసీపై జగన్ రెడ్డి ప్రభుత్వం తాజాగా కేసు నమోదు చేసింది. ఉచిత ఇసుకను కేబినెట్ సమావేశంలో చర్చించలేదని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు.




ఎన్నికల చిహ్నం

తెలుగుదేశం పార్టీ
ఎన్నికల గుర్తుగా
సైకిల్‌ని కేటాయించిన
ఎన్నికల కమిషన్

- టి.డి. జనార్థన్

మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ



పాడి, పౌల్ట్రీ రంగాల్లో అగ్రస్థానం
అనేక ప్రోత్సాహకాలతో
పౌల్ట్రీ పరిశ్రమను 1వ స్థానం,
కోడిగుడ్లు ఉత్పత్తిలో 2వ స్థానం,
మాంసం ఉత్పత్తిలో 4వ స్థానం,
పాల ఉత్పత్తిలో 5వ స్థానంలో
రాష్ట్రాన్ని నిలిపారు
మన చంద్రన్న



- టి.డి. జనార్థన్

# వక్ఫ్ ఆస్తుల దోపిడీకి జగన్ కుట్రలు: షరీఫ్



**వక్ఫ్ బోర్డులో అనర్హులు, ప్రభుత్వ తాబేదార్ల నియామకం**

**వారిద్వారా విలువైన వక్ఫ్ ఆస్తుల్ని కొట్టేసేందుకు జగన్ ప్రభుత్వం పన్నాగం**

**అల్లా ఆస్తులు, భూములు రక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని కబళించడం బాధాకరం**

**వక్ఫ్ బోర్డు పరిధిలోని వేల ఎకరాల భూములు జగన్ జమానాలో అన్యాక్రాంతం**

**వక్ఫ్ భూములు కాజేయాలని చూస్తున్న వైసీపీ నేతలకు శిక్షలు తప్పవు**

అమరావతి: గత ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రవేశపెట్టిన అనేక పథకాలు రద్దు చేయడం తప్ప నాలుగున్నరేళ్లలో ఈ ప్రభుత్వం మైనారిటీలకు చేసిందేమీ లేదని, మైనారిటీ సంక్షేమశాఖ నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు, ముఖ్యమంత్రికి మైనారిటీల సమస్యలు, కష్టాలు పట్టడంలేదని టీడీపీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ ఛైర్మన్ మొహమ్మద్ షరీఫ్ విమర్శించారు. తన శాఖకు విధులు, నిధులు,బాధ్యతలు లేవన్నట్టు అంజాద్ బాషా తన పదవీ కాలాన్ని మాటలతోనే వెళ్లబుచ్చాడన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం షరీఫ్ విలేకరులతో మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు అనేది ముస్లిం మైనారిటీలకు ఎంతో పవిత్రమైన సంస్థ అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మసీదులు, దర్గాల నిర్వహణ నిమిత్తం.. అంజుమన్ సంస్థల నిర్వహణ కోసంముస్లిం వర్గ పూర్వీకులు వేలాది ఎకరాల భూముల్ని అల్లా పేరిట దానమిచ్చారు. వక్ఫ్ ఆస్తులు.. భూములు అంటే అల్లాపేరుతో ఉన్న ఆస్తులనే చెప్పాలి. అలాంటి ఆస్తులు.. భూముల్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. కానీ జగన్ సర్కార్ తన దోపిడీ కోసం వక్ఫ్ ఆస్తుల్ని కూడా దోచుకోవడానికి సిద్ధమైంది. మంత్రులు, వైసీపీ నేతలు.. వక్ఫ్ ఆస్తుల్ని మింగేస్తున్నారని చెప్పడానికి నిజంగా బాధపడుతున్నాం. రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు పరిధిలో దాదాపు 65వేల ఎకరాల భూములుంటే, వాటిలో చాలా వరకు అన్యాక్రాంతమయ్యాయి. కబ్జాలకు గురైన భూములు పోగా ఇప్పటికి ఇంకా 40వేల ఎకరాల భూములు వక్ఫ్ బోర్డు అధీనంలో ఉన్నాయి. జనాభా పెరుగుదల, గ్రామ, పట్టణ, నగరాలవిస్తరణతో వక్ఫ్ భూముల ధరలు అమాంతం పెరిగాయి. కొన్నిచోట్ల ఒక్కో ఎకరం కోట్లాది రూపాయల విలువ పలుకుతోంది. భూముల విలువ పెరగడంతో రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వైసీపీ నేతల కన్ను వాటిపై పడింది. వాటిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన ప్రభుత్వమేమో ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తోందని షరీఫ్ విమర్శించారు.

### వక్ఫ్ ఆస్తులు కొట్టేయాలని చూస్తోంది

నాలుగున్నరేళ్లపాటు కాలయాపన చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు ఏర్పాటు చేసిన వక్ఫ్ బోర్డు కమిటీని వైసీపీ కమిటీలా.. ఏఎంసీ పాలకమండలిలా మొక్కుబడిగా నియమించింది. వక్ఫ్ బోర్డు కమిటీ ఏర్పాటు అనేది కేంద్రప్రభుత్వ చట్టం నిబంధనలకు లోబడి జరగాలి. కానీ ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యుల నియామకంలో ఆ నిబంధనలు పాటించలేదు. బోర్డ్ లో ఎన్నిక ద్వారా వచ్చే సభ్యులు ఎక్కువగా.. నామినేట్ కాబడే వారు తక్కువగా ఉండాలనే నిబంధన ఉంటే.. వైసీపీ ప్రభుత్వం నామినేటెడ్ సభ్యుల్ని ఎక్కువమందిని నియమించి.. ఎన్నిక ద్వారా రావాల్సిన వారిని తక్కువమందిని నియమించింది. న్యాయవాదుల నుంచి ఒకరిని వక్ఫ్ బోర్డులో సభ్యునిగా నియమించాలని.. అతను కూడా బార్ కౌన్సిల్ సభ్యుడైన ముస్లిం వ్యక్తి అయి ఉండాలనే నిబంధనను కూడా ప్రభుత్వం పాటించలేదు. వైసీపీకి వత్తాసు పలికే జూనియర్ లాయర్లను వక్ఫ్ బోర్డ్ సభ్యులుగా నియమించిందని షరీఫ్ విమర్శించారు.

### అర్హుల దరఖాస్తుల్ని బుట్టదాఖలు చేసింది

అలానే రాష్ట్రంలోని లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల కోటాలో వక్ఫ్ బోర్డు సభ్యులుగా తమకు అవకాశం ఇవ్వాలని మాజీ రాజ్యసభ సభ్యులు సైఫుల్లా, కల్నల్ నిజాముద్దీన్‌లు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటే, వారి విజ్ఞప్తిని వైసీపీ ప్రభుత్వం బుట్టదాఖలు చేసింది. కనీసం వారి దరఖాస్తులు ఎందుకు తిరస్కరించారో కూడా వారికి చెప్పకుండా ఆ స్థానాల్లో కూడా వైసీపీ వారినే వక్ఫ్ బోర్డు సభ్యులుగా ప్రభుత్వం నియమించింది.

రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా ఉన్నవారిలో మైనారిటీ వర్గానికి చెందిన ఒకరిని బోర్డ్ సభ్యులుగా నియమించాలనే నిబంధన ఉంది. కానీ జగన్ ప్రభుత్వం ఎమ్మెల్యేలు..ఎమ్మెల్సీలు ఎవరినీ సభ్యులుగా నియమించలేదు. ఇదంతా గమనిస్తే జగన్ ప్రభుత్వం కేవలం వక్ఫ్ భూముల్ని.. ఆస్తుల్ని కాజేయాలన్న కుట్రతోనే అనర్హులతో మొక్కుబడిగా వక్ఫ్ బోర్డుని నియమించినట్లు అర్థమవుతోందని షరీఫ్ అన్నారు.

ఈ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఏర్పాటులో ఇన్నాళ్లు కాలయాపన చేసింది. వక్ఫ్ భూములు కాజేయాలనుకునే వారిని బోర్డులో సభ్యులుగా నియమించే ప్రయత్నాలు చేస్తోంది. ప్రభుత్వ అండతో వక్ఫ్ బోర్డులో చేరి.. తరువాత ప్రభుత్వ దోపిడీకి సహకరించాలనే దురాలోచనలో కొందరు ఉన్నారు. ఒక వక్ఫ్ బోర్డు సభ్యుడి ఎంపిక కోసం ఇటీవల ఎన్నిక జరిగితే.. సాక్షాత్తూ ఆ పదవిలో తమకు అనుకూలమైన వారిని నియమించడం కోసం నేరుగా డిప్యూటీ సీఎం అంజాద్ బాషానే రంగంలోకి దిగారు. ఆయన కాకుండా మరికొందరు వైసీపీ ఎమ్మెల్యేలు కూడా ఆ పదవిలో తమ మనుషుల్ని నియమించాలని ప్రయత్నించారు. ఆ ఒక్క వక్ఫ్ బోర్డు సభ్యుడిగా ఎలాగైనా తమవాడే గెలవాలనే ఉద్దేశంతో ముతవలీలను ప్రలోభపెట్టి.. వారిద్వారా దాదాపు 250 ఓట్లు ఆ సభ్యుడికి వేయించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఆ ఓట్ల కోసం ఓటు హక్కున్న ఒక్కో సభ్యుడికి రూ.10 నుంచి రూ.25 వేల వరకు చెల్లించారనే సమాచారం కూడా ఉంది. ఆ విధంగా వక్ఫ్ బోర్డులో ఖాళీగా ఉన్న ఒక సభ్యుడి ఎంపిక కోసం అధికార పార్టీ నేతలు కోట్లాది రూపాయలు వెచ్చించారు. ఏ దురుద్దేశంతో వైసీపీవారు ఇలాంటి ప్రలోభాలకు తెరలేపారో ముస్లిం సమాజం గ్రహించాలని షరీఫ్ హితవు పలికారు.

### వైసీపీ ప్రభుత్వాన్ని, అధికారపార్టీ నేతల్ని ముస్లిం సమాజం కఠినంగా శిక్షించాలి

వక్ఫ్ భూములు, ఆస్తులను కొట్టేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని, అధికారపార్టీ నేతల్ని ముస్లిం సమాజం ఎన్నటికీ క్షమించకూడదు. కంచే చేను మేసినట్టుగా వక్ఫ్ ఆస్తుల్ని అన్యాక్రాంతం చేసేందుకు ప్రభుత్వమే కుట్రలు పన్నడాన్ని ముస్లిం సమాజం తరుపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆనాడు వక్ఫ్ బోర్డు ప్రత్యేకాధికారిగా ఉన్న ఇక్బాల్ నేతృత్వంలో అన్యాక్రాంతమైన దాదాపు 300ఎకరాల భూముల్ని కబ్జా దారుల నుంచి విడిపించారు. టీడీపీ ప్రభుత్వం వక్ఫ్ భూముల్ని కాపాడేందుకు.. వక్ఫ్ బోర్డు ఉనికిని రక్షించేందుకు కృషి చేసింది. టీడీపీ హయాంలో ప్రభుత్వ సొమ్ముతోనే షాదీఖానాలు నిర్మించి, మసీదులకు మరమ్మతులు చేయించి, అంజుమన్ సంస్థల ఆస్తుల్ని కాపాడేందుకు చర్యలు తీసుకున్నారు. కానీ నేడు జగన్ రెడ్డి ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల్ని దిగమింగేందుకు అధికారాన్ని దుర్వినియోగం చేస్తోంది. వక్ఫ్ బోర్డులోని కొందరు సభ్యులు... మైనారిటీ శాఖాధికారులు కూడా ప్రభుత్వ దోపిడీకి సహకరిస్తున్నారు. వక్ఫ్ భూములు తాకట్టు పెట్టడానిక, అద్దెకు ఇవ్వడానికి, నచ్చినవారికి ధారాదత్తం చేయడానికి కొందరు అధికారులు ఇష్టానుసారం నో అబ్జెక్షన్ సర్టిఫికెట్స్ ఇస్తున్నారు. వక్ఫ్ భూములు ప్రభుత్వానికి.. వైసీపీ నేతలకు దోచిపెట్టేందుకు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారుల్ని వదిలిపెట్టేది లేదు. టీడీపీ ప్రభుత్వం రాగానే జ్యుడీషియల్ విచారణ జరిపించి, తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ కఠినంగా శిక్షిస్తాం. అలానే వైసీపీ ప్రభుత్వ పెద్దల చెరలోని వక్ఫ్ భూములు ఆస్తుల్ని కూడా వెనక్కు తీసుకుంటాం. ముస్లిం మైనారిటీలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అణచివేస్తున్నది చాలక.. చివరకు వక్ఫ్ ఆస్తుల్ని కూడా కొట్టేయడానికి వెంపర్లాడుతున్న జగన్ రెడ్డిని.. అతని ప్రభుత్వాన్ని ముస్లిం సమాజం కఠినంగా శిక్షించాలని షరీఫ్ పిలుపునిచ్చారు.

# మెరుగైన సమాజం కోసం కాదు.. మెరుగైన సంపదకోసమే: మాణిక్యాలరావు

అమరావతి: ప్రజలపై, తెలుగుదేశం పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెట్టడం జగన్ రెడ్డికి.. అతని ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని, సైకో రెడ్డి బాటలోనే కొన్ని మీడియా సంస్థలు, ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తూ జగన్ రెడ్డికి ఊడిగం చేస్తున్న టీవీ-9 రజనీకాంత్ లాంటి వారు నడుస్తున్నారని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో టీవీ-9 తెలుగు న్యూస్ ఛానల్ ప్రజలపక్షాన నిలిచి, ప్రజల గొంతుకగా మారితే, నేడు జగన్ రెడ్డి గొంతుకగా పనిచేస్తోందని దుయ్యబట్టారు. 2019లో ముఖ్యమంత్రి అయిన తరువాత జగన్ రెడ్డి పనితనం.. అయన ప్రభుత్వ పనితీరు నెల రోజుల్లోనే ఏపీ ప్రజలకు అర్థమైంది. ప్రజలు గ్రహించిన వాస్తవాల లోతుల్లోకి వెళ్లి ప్రజల మనస్సాక్షిగా మారాల్సిన టీవీ-9 ఛానల్ మాత్రం సాక్షి-2 గా మారింది. సాక్షి మీడియాకు మేమేమీ తీసిపోము.. సాక్షికంటే రెండాకులు ఎక్కువే చదివాము అన్నట్లుగా టీవీ-9 వ్యవహరిస్తోందని మాణిక్యాలరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### దళితులు.. ఇతర వర్గాలపై జరుగుతున్న దారుణాలపై రజనీకాంత్ ఏనాడూ స్పందించలేదు

రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, అవినీతి, దోపిడీ టీవీ-9 రజనీకాంత్ కు ఎందుకు కనిపించడం లేదు? ఏపీలో జరుగుతున్న దారుణాలపై ఏనాడైనా టీవీ-9 రజనీకాంత్ మాట్లాడారా? డాక్టర్ సుధాకర్ని పిచ్చివాడిని చేసి చంపేసినప్పుడు, డాక్టర్ అచ్చెన్నను వైసీపీ నేతలు వేధించి, హింసించి చివరకు అతను ఆత్మహత్యకు పాల్పడేట్టు చేసినప్పుడు.. టీవీ-9 ఎందుకు వాస్తవాలు ప్రజల ముందు ఉంచలేదు? ఇలా చెప్పుకుంటూ పోతే ఈ ప్రభుత్వంలో దళితులపై జరిగిన దారుణాలు..దుర్మార్గాలు అనేకం.. కానీ ఏనాడూ ఏ ఒక్క ఘటనపై కూడా టీవీ-9 మానవతా దృక్పథంతో స్పందించలేదు. జగన్ రెడ్డి అండతో అతని కార్యకర్తలు.. అతని సామాజిక వర్గం బరితెగించి దళితులపై మూత్రం పోస్తున్నా టీవీ-9 రజనీకాంత్ లో జగన్ పై చేపిస్తున్న బానిసత్వం ఏ మాత్రం తగ్గలేదని మాణిక్యాలరావు అన్నారు.

### పేరుకే మెరుగైన సమాజం కోసం..

టీవీ-9 ఛానల్ క్యాప్షన్ మెరుగైన సమాజం కోసం అని ఉంటుంది. కానీ ఆ ఛానల్ మెరుగైన సంపద కోసం..జగన్ కోసం పనిచేస్తోంది. భారతదేశ చరిత్రలో ఎన్నడూ చూడని రాజకీయ కక్షలు, కుట్ర రాజకీయాలు రాష్ట్రంలో జరుగుతుంటే అవేవీ నాలుగున్నరేళ్లలో టీవీ 9కు కనిపించలేదు. నిరంతరం తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నేతలపై దాడులు, ఆఖరికి టీడీపీ ప్రధాన కార్యాలయంపైనా, ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబుపై వైసీపీ నేతలు దాడిచేసినా రజనీకాంత్‌కు అవేవీ అధికారపార్టీ దుశ్చర్యలుగా కనిపించలేదు. తన అవినీతితో రాష్ట్రాన్ని నాశనం చేసినా, ప్రజలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడేలా చేసినా జగన్‌రెడ్డి నిజస్వరూపం రజనీకాంత్‌కు కనిపించలేదని మాణిక్యాలరావు విమర్శించారు.



### మహాసేనపై తప్పుడు కేసులు

టీవీ-9 ముసుగులో రజనీకాంత్ చేసిన, చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని వాస్తవాలతో ఖండిస్తున్నాడని మహాసేన రాజేశ్ పై టీవీ-9 రజనీకాంత్ తప్పుడు కేసు పెట్టారు. మీడియా సంస్థ ముసుగులో చంద్రబాబుని, ఆయన కుటుంబాన్ని, లోకేశ్‌ను రజనీకాంత్ బద్నాం చేస్తుంటే, వారిపై విషప్రచారం చేస్తుంటే.. టీడీపీ నాయకుడిగా, మహాసేన మీడియా ప్రతినిధిగా రాజేశ్ స్పందించకూడదా? టీడీపీలో చంద్రబాబు తర్వాత ఆయన భార్య.. కుమారుడేనా.. ఎస్సీ, బీసీ నేతలు లేరా అని పార్టీనేతల మధ్య చిచ్చుపెట్టేలా టీవీ-9 ద్వారా రజనీకాంత్ విషప్రచారం చేయడం తప్పుకాదు గానీ, ఆ విష ప్రచారాన్ని ఖండించడం రాజేశ్ చేసిన తప్పా? రాజేశ్ పై తప్పుడు కేసులు పెట్టి.. హైదరాబాద్ పోలీసులతో అతనికి ఫోన్లు చేసి బెదిరించినంత మాత్రాన నిజం, అబద్ధమైపోదని రజనీకాంత్ గ్రహించాలి. రాజేశ్ పై టీవీ-9 రజనీకాంత్ తప్పుడు కేసు పెడితే.. అతనిపై మేం కేసులు పెట్టలేమా? ఏపీలో నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డి దుర్మార్గాలను ఎదుర్కొన్న మాకు.. మా పార్టీ నేతలకు రజనీకాంత్ లాంటి పిల్ల పాముల్ని ఎదుర్కోవడం లెక్కకాదు. రజనీకాంత్ టీవీ-9 ముసుగులో మెరుగైన సమాజం కోసమని కలరింగ్ ఇవ్వకుండా, సాక్షి మీడియాలానే నేరుగా జగన్ రెడ్డి బానిసగా ప్రజల్లోకి రావాలి. టీవీ-9 ఛానల్ నిజమైన మీడియా సంస్థే అయితే.. మీడియా విలువలకు కట్టుబడితే తాము ఎవరి పక్షమో తక్షణమే తేల్చాలి. బరితెగించి రోడ్డెక్కే రజనీకాంత్ లాంటి వారికి ఎలా బుద్ధిచెప్పాలో టీడీపీకి బాగా తెలుసు. ఏపీలో జరిగే అరాచకాలు, దుర్మార్గాలపై టీవీ-9 స్పందించని ప్రతిసారి మేం ఆ ఛానల్ ను తప్పుపడుతూనే ఉంటాం. టీవీ-9 నిజంగా ఏపీలో బాధితుల పక్షాన నిలిచి, బాధించే జగన్ రెడ్డిపై పోరాడితే మేం కూడా స్వాగతిస్తాం. అలా కాదు మేం జగన్ రెడ్డి బానిసగానే పనిచేస్తామని రజనీకాంత్ నిర్ణయించుకుంటే.. తక్షణమే ఆయన మహాసేన రాజేశ్ కు క్షమాపణ చెప్పాలని మాణిక్యరావు డిమాండ్ చేశారు.

# సాగు కుదేలు.. రైతు దిగాలు!

## జగన్ పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యం: ఆలపాటి

సున్నావడ్డీకి రుణాలిస్తానని రైతులకు జగన్‌రెడ్డి గుండుసున్నా చుట్టాడు

రైతు భరోసా కేంద్రాల్ని రంగులు, రాజకీయ కేంద్రాలుగా మార్చాడు

నాలుగున్నరేళ్లలో 3వేలకు పైగా రైతుల ఆత్మహత్యలు..

జగన్‌రెడ్డి రైతాంగానికి, వ్యవసాయానికి చేసింది శూన్యం

అమరావతి: రైతుని రాజుని చేస్తాను.. వ్యవసాయాన్ని పండుగగా మారుస్తానని బీరాలు పలికిన జగన్‌రెడ్డి, నాలుగున్నరేళ్లలో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని దారుణంగా దెబ్బతీసి, రైతుల నడ్డి విరిచాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో వ్యవసాయరంగాన్ని ఏ విధంగా నిర్వీర్యం చేశాడో, రైతాంగాన్ని ఎంత దగా చేశాడో వివరించారు.

అధికారంలోకి రాకముందు రైతులకు అరచేతిలో వైకుంఠం చూపిన జగన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చాక రైతులు 9పంటలకాలాలు పూర్తిచేసినా ఒక్కసారి కూడా సకాలంలో ఎరువులు.. విత్తనాలు అందించలేక పోయాడు. ఆఖరికి గిట్టుబాటు ధర, పంటల బీమా సాయం కూడా సక్రమంగా అందించలేదు. ప్రతిపక్ష నేతగా రైతులకు ఇచ్చిన భరోసాను విస్మరించి.. అధికారంలోకి వచ్చాక ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రాల్ని రంగుల కేంద్రాలుగా, రాజకీయ కేంద్రాలుగా మార్చాడని ఆలపాటి విమర్శించారు.

**రైతుల్ని కులమతాలు, ప్రాంతాలవారీగా విడగొట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డే**

వ్యవసాయాన్ని, రైతుల్ని చంద్రబాబునాయుడు కుల మతాలు.. ప్రాంతాలకు అతీతంగా ఆదుకుంటే, జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించాడు.రైతుల్లోకూడా కులమతాలు.. వర్గ,ప్రాంతాలు చూసిన ఏకైక ముఖ్యమంత్రిగా నిలిచాడు. రైతుల్ని ఆదుకోవాలన్న దృఢ సంకల్పంతో చంద్రబాబునాయుడు వారికి సబ్సిడీపై వివిధ రకాల యాంత్రీకరణ పరికరాలు... ట్రాక్టర్లు.. డ్రిప్ పరికరాలు అందించారు. రాయలసీమ జిల్లాల్లోని రైతాంగానికి ఉచితంగా విత్తనాలు, డ్రిప్ పరికరాలు అందించారు. రైతుల పంట ఉత్పత్తుల్ని గిట్టుబాటు ధర కంటే అధికధరకు కొనేలా టీడీపీ ప్రభుత్వం పనిచేసింది. వ్యవసాయానికి ప్రధానమైన సాగునీటి ప్రాజెక్టుల్ని పరుగులు పెట్టించి... పట్టిసీమ వంటి ఎత్తిపోతల పథకాలతో లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుని స్థిరీకరించింది. టీడీపీ ప్రభుత్వం రైతులకు చేసిన సాయం, మేలులో అరశాతం కూడా జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో చేయలేదని ఆలపాటి స్పష్టం చేశారు.

**జగన్ పాలనలో 3 వేలకు పైగా రైతుల ఆత్మహత్యలు**

రైతులకు అందించే రైతుభరోసా సాయం కొందరికే ఇచ్చి జగన్‌రెడ్డి రైతుల్ని అవమానించాడు. కౌలు రైతుల కష్టాన్ని గుర్తించకుండా, వారికి ఎలాంటి సాయం అందించకుండా, వారు అసలు రైతులే కాదన్నట్టు నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాడు.జగన్‌రెడ్డి రైతు వ్యతిరేక విధానాలతో,రాష్ట్రంలో దాదాపు 3వేలకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే.. ఏనాడూ ఒక్క రైతు కుటుంబాన్ని కూడా ముఖ్యమంత్రి హోదాలో జగన్‌రెడ్డి పరామర్శించలేదు. తండ్రి మరణాన్ని తట్టుకోలేక వందలాదిమంది చనిపోయారని ఓదార్పు యాత్రలు చేసిన జగన్ రెడ్డికి రైతు యాత్రలు చేయాలనిపించలేదా? మేనిఫెస్టో తనకు బైబిల్,ఖురాన్‌తో సమానమని చెప్పే జగన్‌రెడ్డి,హామీ ఇచ్చినట్టుగా నాలుగున్నరేళ్లలో ఒక్కరైతుకి కూడా ఏటా రూ.50 వేల ఆర్థికసాయం ఎందుకు చేయలేదు? తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులుగా గుర్తింపుపొంది అన్ని



రకాల ప్రయోజనాలు పొందిన వారు, జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎందుకు రైతులు కాకుండా పోయారు? రైతు భరోసా పేరుతో జగన్‌రెడ్డి రాష్ట్రంలోని కొద్దిమంది రైతులకు ఇస్తున్న రూ.7,500ల సొమ్ము రైతుకి ఏ మూలకు సరిపోవడంలేదు. టీడీపీ ప్రభుత్వం రైతులకు 23వేల ట్రాక్టర్లు రైతుబంధు పథకం కింద అందిస్తే.. జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో కేవలం 6 వేల ట్రాక్టర్లు.. అవి కూడా తన పార్టీ వారికే ఇచ్చాడు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ.23.. రూ.30...రూ.90 అందించిన కసాయి ఈ ముఖ్యమంత్రి. సున్నా వడ్డీకే రైతులకు రుణాలు ఇస్తున్నానని నమ్మబలికి రైతుల రుణాలకే గుండుసున్నా చుట్టాడు. రంగు మారిన, తడిచిన ధాన్యం ప్రతిగింజను కొంటానని చెప్పి.. వైసీపీ కార్యకర్తలు.. నేతల్ని దళారులుగా మార్చి రైతుల కష్టాన్ని దోపిడీ చేశాడు. నాలుగున్నరేళ్లలో ఏ పంట ఉత్పత్తుల్ని అయినా జగన్‌రెడ్డి పూర్తిగా గిట్టుబాటు ధర చెల్లించి కొన్నానని నిరూపించగలడా? రైతులకు సకాలంలో నీరు అందించలేని, ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని ఈ ప్రభుత్వం.. ఈ ముఖ్యమంత్రి రైతుల్ని ఉద్ధరించామని చెప్పుకోవడం సిగ్గుచేటు. ఆఖరికి రైతుల పంటకాల్వల బాగుకోసం కేటాయించిన నిధుల్ని కూడా వైసీపీ నేతలు మింగేయడంతో, చివరి ఆయకట్టు రైతులు నీరందక అల్లాడిపోతున్నారని ఆలపాటి అన్నారు.

**వ్యవసాయమంత్రికి.. ముఖ్యమంత్రికి కాడికి మేడికి తేడా తెలుసా?**

ఎన్నికలకు ముందు ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50పైసలకు ఇస్తానన్న జగన్‌రెడ్డి.. ముఖ్యమంత్రి అయ్యాక రూ.5.85లు వసూలు చేస్తున్నాడు. చంద్రబాబు హయాంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన రాష్ట్ర ఆక్వారంగం నేడు జగన్ పాలనలో అట్టడుగు స్థానానికి పడిపోయింది. ఒక్కో రైతు తలపై రూ.2.45లక్షల అప్పుపెట్టిన ఈ అప్పుల ముఖ్యమంత్రి, రాష్ట్రాన్ని.. రైతుల్ని అప్పుల ఊబిలోకి నెట్టాడు. పాడి రైతుల్ని ఆదుకుంటానని నమ్మబలికి పాల డెయిరీలు.. సహకారసంఘాల పరిధిలోని రూ.6వేల కోట్ల ఆస్తుల్ని గుజరాత్‌కు చెందిన అమూల్ సంస్థకు ధారాదత్తం చేసిన ఘనుడు ఈ ముఖ్యమంత్రి. అమూల్ సంస్థకు పాలుపోసే రైతులకు బోనస్‌లు ఇస్తూ.. ఇతర డెయిరీలకు పాలుపోసే పాడిరైతులపై జగన్‌రెడ్డి కక్షసాధింపులకు పాల్పడుతున్నాడు. నాలుగున్నరేళ్లలో రైతులకు జగన్ చేసిన మోసంతో వ్యవసాయరంగమే మూతపడింది. కరువు మండలాలను ఏ దామాషా ప్రకారం ప్రకటించాడో ముఖ్యమంత్రి చెప్పాలి. నీరు అందుబాటులో ఉండి కూడా రైతులు పంటలు ఎందుకు కాపాడుకోలేకపోతున్నారో చెప్పాలి. వ్యవసాయశాఖ మంత్రి కాకాణికి,ముఖ్యమంత్రికి రైతులగురించి వ్యవసాయం గురించి ఓనమాలు తెలుసా? కాడికి, మేడికి తేడా తెలుసా.. దాపట ఎద్దుకి.. లోపట ఎద్దుకి వ్యత్యాసం తెలుసా? ఏ నేలలో ఏ పంట పండుతుందో ఎన్ని ఎకరాలకు ఎంత నీళ్లు అవసరమో తెలుసా? పెరిగిన ఎరువుల.. విత్తనాలు ధరల్ని అదుపుచేయకుండా కృత్రిమకొరత సృష్టించి, రైతుల్ని దోపిడీ చేసిన దుర్మార్గపు ప్రభుత్వం జగన్‌రెడ్డి ప్రభుత్వం అని ఆలపాటి మండిపడ్డారు.

## రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడుస్తోంది:

కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం): ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తోందని, చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక జగన్ కక్ష్య పూరితంగా చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారని ఎమ్మిగనూరులో మాజీ కేంద్ర మంత్రి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. జగన్ న్యాయ వ్యవస్థను మేనేజ్ చేస్తూ సీఐడీ కేసులలో 3 వేలకు పైగా వాయిదాలు తీసుకున్నారు. సామాన్యుడికి ఇన్ని వాయిదాలు ఇస్తారా. మరోసారి ఏపీలో వైసీపీని గెలిపిస్తే రష్యాలో పుతిన్ చేస్తున్న పాలన ఏపీలో వస్తుంది. రాష్టంలో వైసీపీ ఎమ్మెల్యేలకు రైతుల కష్టాలు పట్టవు. వలసలు వెళుతున్న పట్టించుకోరు. ఇసుక, అక్రమ మద్యం ఎర్ర మట్టి వ్యాపారాలు చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో వర్షాలు లేక పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేలు పరిహారం చెల్లించాలని సూర్య ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు.

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలంటే

## 20 నుంచి 30 ఏళ్లు పడుతుంది

- లే అవుట్లోని రహదారులను పరిశీలించిన టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

పాలకొల్లు (చైతన్యరథం): జగన్ ప్రభుత్వం ఇచ్చిన ముంపు లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం చేపట్టాలంటే 20 నుంచి 30 ఏళ్లు పడుతుందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.. పశ్చి మగోదావరి జిల్లా పాలకొల్లు మండలంలో పేదలు, మహిళలకు శివదేవుని చిక్కాల గ్రామం నక్కలతిప్పలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలుగా ఇచ్చిన 42 ఎకరాల ముంపు భూమిని లబ్ధిదారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ లేఅవుట్లో రహదారులకు 20 అడుగుల కేటాయించడంతో ఇంటి నిర్మాణాలు చేసుకుంటే నివాసం ఉండే పరిస్థితి ఉండదని క్షేత్రస్థాయిలో కళ్లకు కట్టినట్లు చూపించారు. పేదలు, మహిళలకు జగన్ ప్రభుత్వం ఇచ్చిన



దారీ, తెన్నూ లేని లేఅవుట్లో ఇంటి నిర్మాణం జరుపుకుంటే దుర్భర పరిస్థితి తప్పదని

మండిపడ్డారు. 3 వేల మందికి సెంటు పట్టా ఇస్తే.. అందులో సుమారు పది వేల మంది వరకు జీవనం సాగిస్తారని.. ఇరుకైన 12 అడుగుల రహదారిలో ఏ విధంగా రాకపోకలు సాగిస్తారని నిమ్మల ప్రశ్నించారు. గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం లేఅవుట్లో 33 అడుగుల రహదారి ఉండాల్సి ఉంటే.. ఈ లేఅవుట్లో 20 అడుగుల రహదారికి అధికారులు ఏ విధంగా అనుమతిచ్చారో చెప్పాలన్నారు. జగన్ ప్రభుత్వంలో మోసపోయిన లబ్ధిదారులంతా ఈ నెల 15వ తేదీన వంట వార్పు నిరసన కార్యక్రమానికి కదలిరావాలని నిమ్మల పిలుపునిచ్చారు.

## డిప్యూటీ సిఎం నారాయణ స్వామికి అంత స్థాయి లేదు: పాతర్ల రమేష్

అమరావతి, చైతన్యరథం: చంద్రబాబు లోకేష్‌లను విమర్శించే స్థాయి డిప్యూటీ సీఎం నారాయణస్వామి మంత్రి జోగి రమేష్‌లకు లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు, అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ బీసీ,ఎస్సీ ఎస్టీ, మైనారిటీల కోసమే పుట్టిన పార్టీ అని ఆయన గుర్తు చేశారు. దళితులపై రాష్ట్రవ్యాప్తంగా హత్యలు, హత్యాచారాలు దాడులు జరిగితే నారాయణస్వామి ఏనాడైనా పట్టించుకున్నాడా అని నోరు తెరిచాడా అని ఆయన విమర్శించారు, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 28 మంది దళితుల ప్రాణాలను బలి తీసుకున్నారని, దళితులపై 6 వేలకు పైగా దాడులు జరిగితే ఏనాడైనా నారాయణస్వామి కానీ వైసిపి దళిత మంత్రులు గాని, శాసనసభ్యులుగాని నోరు తెరిచారా? అని ఆయన అన్నారు. చంద్రబాబు, లోకేష్‌లను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి 53 రోజులు జైల్లో బంధించారని చంద్రబాబు ఆరోగ్యంపై దెబ్బ తీయాలని జగన్ ఎన్ని కుట్రలు చేసినా దేవుడే చంద్రబాబు రక్షించాడని ఆయన అన్నారు. చంద్రబాబు పాలల్లో దళితులకు పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అన్యాయని దళితులకు న్యాయం జరిగిందని ఆయన తెలిపారు



అమరావతి, చైతన్యరథం: గత నాలుగున్నరేళ్ల కాలంలో రైతులను, వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి రైతు భరోసా పేరుతో రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసా పేరుతో రైతులకు పెట్టుబడిసాయం చేస్తున్నానంటూ ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి ఘనంగా చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవానికి జగన్‌రెడ్డి రైతులను నిలువునా మోసం చేశారు. ఎన్నికల సమయంలో ఒక్కో రైతుకు ఏడాదికి ఒకే సారి 13,500రూపాయలు పెట్టుబడి సాయం కింద ఇస్తానని హామీనిచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదికి 7,500రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అది కూడా మూడు విడతల్లో విడుదల చేస్తున్నారు. ఈ కారణంగా ఐదేళ్ల కాలంలో ఒక్కో రైతు దాదాపు 30వేల రూపాయలను నష్టపోయారు. జగన్ రెడ్డి తన హామీ మేరకు ఏడాదికి 13,500 ఇవ్వాల్సి ఉండగా, కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆరు వేల రూపాయలను తన ఖాతాలో వేసుకొని తాను హామీ ఇచ్చిన మేరకు మొత్తం పెట్టుబడి సహాయాన్ని ఇస్తున్నట్లుగా ఫోజు కొడుతున్నారు.కేంద్రం ఇస్తున్న నిధులను తాను ఇచ్చిన హామీకి అదనంగా ఇచ్చి రైతులకు అదుకోవాల్సి పోయి ఇచ్చిన హామీని తుంగలో తొక్కి రైతులను మోసం చేశారు. లబ్దిదారుల సంఖ్యలోనూ జగన్‌రెడ్డి రైతులను దగా చేశారు. ఎన్నికలకు ముందు రైతులకు, కౌలురైతులందరికీ రైతు భరోసా అందిస్తానని చెప్పారు.కానీ ఆచరణలో మాత్రం వడపోత పోసి అనేక ఆంక్షలు పెట్టి 64 లక్షల మంది రైతులు ఉండగా దాదాపు 51 లక్షల మంది రైతులకు మాత్రమే రైతు భరోసా ఇస్తున్నారు. కౌలురైతులు రాష్ట్ర వ్యాప్తంగా 17లక్షల మంది ఉండగా కేవలం లక్షన్నర మందికి మాత్రమే పెట్టుబడిసాయం అందిస్తున్నారు. కౌలు రైతుల్లో అత్యధిక మంది అగ్రవర్ణాల పేదలు ఉండగా...వారికి ఈ పథకం వర్తించదంటూ షరతులు పెట్టి కౌలు రైతులను మోసం చేశారు.

ఒకవైపు పెట్టుబడిసాయంలో తానిచ్చిన హామీని నెరవేర్చని జగన్‌రెడ్డి చంద్రన్న అమలు చేసిన రైతు సంక్షేమ పథకాలను, అన్నదాత సుఖీభవ పథకాలను రద్దు చేసి రైతు ద్రోహిగా మారారు. చంద్రన్న రైతు రుణమాఫీ నాలుగు, ఐదు విడతలు అమలు చేసి ఉంటే ఒక్కో రైతుకు రూ.40వేల రూపాయల లబ్ది చేకూరి ఉండేది. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు 15వేల రూపాయల సాయాన్ని అందించి ఉంటే ఐదేళ్లలో ఒక్కో రైతుకు 75వేల రూపాయల లబ్ది చేకూరేది. అంటే మొత్తం ఒక్కో రైతుకు లబ్ది చేకూర్చాల్సిన లక్షా 15 వేల రూపాయల పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారు. కానీ తానిస్తున్నది కేవలం 37,500 రూపాయలు మాత్రమే. అదే చంద్రబాబు పాలనా కాలంలో రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రైతులకు 21 వేల కోట్ల రూపాయల లబ్ది చేకూర్చారు. చంద్రబాబు పాలనా కాలంలో ఈ పథకాలను 55 లక్షల మందికి అందించగా జగన్‌రెడ్డి మాత్రం 52 లక్షల మందికి మాత్రమే ఇచ్చారు.

రైతులకు ఎంతో మేలు చేసిన వడ్డీ రాయితీ పథకాలను కూడా జగన్ నిర్వీర్యం చేశారు. మూడు లక్షల రుణం వరకు ఉన్న పావలా వడ్డీ పథకాన్ని చంద్రబాబు అమలు చేస్తే దాన్ని జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారు. చంద్రబాబు హయాంలో మూడు లక్షలకు ఏడాదికి ఆరు వేల రూపాయల వడ్డీ చెల్లిస్తే సరిపోయేది. కానీ నేడు 12 వేల రూపాయల చెల్లించాల్సి వస్తోంది. అలాగే లక్ష లోపు రుణాలకు సకాలంలో చెల్లిస్తే సున్నా వడ్డీ వర్తింపజేసే పథకాన్ని చంద్రబాబు అమలు చేస్తే జగన్‌రెడ్డి దాన్ని కూడా నిర్వీర్యం చేశారు. 2022-23 ఏడాదికి సంబంధించి రబీ పంట బీమా ప్రీమియం చెల్లించక పోవడంతో పెద్దఎత్తున రైతులు నష్టపోయారు.

జగన్‌రెడ్డి పాడి రైతులను పెద్ద ఎత్తున ఆదుకుంటానని చెప్పి చివరికి వారి నోట్లో గడ్డి పెట్టారు. పాడి రైతులకు లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇస్తామనే హామీ ప్రకారం నాలుగున్నరేళ్లలో రూ.1,250కోట్లు పాడి రైతులకు ఇవ్వకుండా ఎగనామం పెట్టారు. కేసుల మాఫీ కోసం సహకార డైయిరీల ఆస్తులతో పాటు ప్రభుత్వ ధనం రూ.6,000 కోట్లు అమూల్ కు ధారాదత్తం చేస్తున్నారు. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి, మాట తప్పి నేడు ఆక్వా, నాన్ ఆక్వా జోన్ గా విడదీసి యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.85 వరకు వసూలు చేస్తూ ఆక్వారంగాన్ని దెబ్బతీశారు. చంద్రన్న పాలనలో వారంలోనే ధాన్యం బకాయిలు చెల్లింపులు చేయగా.. జగన్ రెడ్డి పాలనలో నెలలు గడుస్తున్నా బకాయిలు చెల్లించడం లేదు. ధాన్యం సేకరణ తగ్గించారు. ఎంఎస్‌పీకి తూట్లు పొడుస్తూ తరుగు, తేమ పేరుతో టన్నుకు సుమారు 3వేలు కోత కోస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులకు 90%, ఎస్సీ, ఎస్టీలకు 100% సబ్సిడీతో చంద్రన్న ప్రభుత్వం ఇచ్చిన డ్రిప్, స్ప్రింక్లర్లను రద్దు చేసి వాణిజ్య పంటల రైతులకు జగన్ రెడ్డి ద్రోహం చేశారు. చంద్రన్న రైతు రథం ద్వారా 23వేల ట్రాక్టర్లు ఇవ్వగా, జగన్ రెడ్డి ఇచ్చింది కేవలం 6వేలు మాత్రమే.

రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2వ స్థానంలో ఉందని ఎన్సీఆర్బీ రిపోర్ట్ స్పష్టం చేసింది. ఇప్పటివరకు 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలోనే ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ ప్రథమస్థానంలో ఉంది.

ఒక్కో రైతు కుటుంబంపై సగటున రూ.2,45,554 అప్పు ఉన్నట్లు జాతీయ గణాంక సర్వేలో తేలింది. రాష్ట్రంలోని రైతులపై రూ.1,91,970.26 కోట్ల రుణభారం ఉందని కేంద్రం స్పష్టం చేసింది. ఏ పంటకూ మద్దతు ధర లభించడం లేదు. ఆర్బీకేలు ఆర్భాటమే తప్ప రైతుకు ఒరిగిందేమీ లేదు. ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి విపత్తుల నిధి కింద ఆదుకుంటామని చెప్పి దగా చేశారు. ధాన్యం సేకరణను 35 లక్షల టన్నులకు కుదించారు. సాగునీటి ప్రాజెక్టులపై చంద్రన్న రూ.68 వేల కోట్లు ఖర్చు చేయగా.. జగన్ రెడ్డి రూ.25వేల కోట్లు మాత్రమే ఖర్చుచేసి సాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేశారు. చంద్రన్న వ్యవసాయాన్ని పండగ చేయగా, జగన్ రెడ్డి రైతును నయవంచనకు గురి చేశారు.



నెల్లూరు నగరం 6వ డివిజన్‌లో జీనిగలవారివీధిలో... బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డివిజన్‌లో పర్యటిస్తూ... గడప గడపకు వెళ్లి...వైసీపీ వైఫల్యాలను ప్రజలకి తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రానికి...చంద్రబాబు సీఎం అయితేనే... మీ భవిష్యత్ గ్యారెంటీ ఉంటుందని వివరించారు. అనంతరం మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ... ఈ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందన్న విషయం...ప్రజలందరికి తెలుసునన్నారు. ఎవరైనా అన్యాయాన్ని ప్రశ్నిస్తే... వారిని జగన్ ప్రభుత్వం భయపెట్టి... వారిపై అక్రమ కేసులు పెట్టించడం దుర్మార్గమన్నారు. జగన్మోహన్‌రెడ్డి డెవలప్‌మెంట్‌కి అర్థమే తెలియదని... రాష్ట్రంలో డెవలప్మెంట్ లేకపోతే.. మరో శ్రీలంకగా ఆంధ్రప్రదేశ్ మారిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా..మునిసిపల్ మాజీ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ ,స్టేట్ కార్యదర్శి రాజా నాయుడు, కువ్వరపు బాలాజీ,ప్రశాంత్, కొండ ప్రవీణ్,అన్నపూర్ణ, వేణు.. టీడిపి ముఖ్య నేతలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా (చైతన్యరథం): రాష్ట్రంలో అధికార పార్టీ పేరుతో వైసీపీ నేతలు చేస్తున్న అక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్న టీడీపీ కార్యకర్తలు, నేతలపై తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేయడం సర్వసాధారణంగా మారింది. అక్రమాలు చేస్తున్న నాయకులపై అధికారులు చర్యలు తీసుకోవాలంటూ.. ప్రతిపక్ష నేతలు, స్థానికులు ప్రశ్నించగా.. పోలీసుల చేత బలవంతపు కేసులు పెట్టించి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తాజాగా మంగళవారం పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం



విప్పర్ల రెడ్డిపాలెంకి చెందిన నరసరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై ఏపీ పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. తెలంగాణ మద్యం తీసుకొచ్చి ఏపీలో అమ్ముతున్నారని అక్రమ కేసులు పెట్టి రిమాండ్ కు తరలించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం దారుణమని టీడీపీ నేతలు మండిపడ్డారు. టీడీపీ కార్యకర్తలు, సానుభూతిపరులపై ఇప్పటికే 60 వేల కేసులు పెట్టారని, పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీలను వేధిస్తున్నారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని, ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా 2024లో టీడీపీ గెలుపును ఎవరూ అపలేరన్నారు.

తంబళ్లపల్లె (చైతన్యరథం): టీడీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, మాజీ శాసనసభ్యులు శంకర్ యాదవ్ వ్యాఖ్యానించారు. బూచిపల్లి శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు చేసి అనంతరం... బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమని వైసీపీ పనిఅయిపోయిందన్నారు. ఇప్పటికే బాదుడేబాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలు పూర్తి చేసి భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం జరుపుతున్నామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఏ విధంగా ప్రజల భవిష్యతుకు భరోసా ఇచ్చే విధి విధానాలను వివరించాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు.

# మమ్మల్ని మన్నించండి బాబు గారు..!

మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**2014-2019 మధ్య ఏపీ సిఎంగా చంద్రబాబు నాయుడు గారు ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల శ్రేయస్సు కోసం, బిడ్డల బంగారు భవిష్యత్ కోసం, భావితరల జీవితాల్లో సంతోషం నెలకొల్పడానికి చేసిన కొన్ని మంచి పనులు.**



తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో టిడిపి అధినేత ఎన్.చంద్రబాబునాయుడు ప్రతి గంట, ప్రతి నిమిషం, ప్రతి సెకండ్ ప్రజల కోసమే పరిశ్రమించారు. అటు ఉమ్మడి రాష్ట్రాన్ని, ఇటు రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారు. తెలుగు ప్రజల బిడ్డలకు మంచి భవిష్యత్తును అందించారు. అటువంటి నేతను అక్రమంగా అరెస్ట్ చేసి జగన్ రెడ్డి ప్రభుత్వం 52 రోజుల పాటు జైల్లో పెట్టి ఇబ్బందులుకు గురిచేసింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు చేసిన అనేక మంచి పనులను అనేక మంది నెమరవేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, మా పిల్లల భవిష్యత్ కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన నిన్ను ఓడించి తప్పు చేశామంటూ చాలా మంది పశ్చాతప పడుతున్నారు. ముఖ్యంగా 2014-19 మధ్య కాలంలో విభజిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సీమాంధ్ర స్వరూపాన్నే మార్చేసిన ఆయన విజన్, విధానాలు, కృషి గురించి శ్రీనివాస్ నాయుడు అనే ఒక సామాన్యుడు "మమ్మల్ని మన్నించండి బాబుగారు" అంటూ ఒక ఆన్‌లైన్ బుక్‌ను తయారు చేశారు. రాష్ట్రంలో నాటి, నేటి పరిస్థితిని గమనించి కలత చెందిన విశాఖ పట్నానికి చెందిన ఈయన ఈ సంకలనాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చారు. ఆ బుక్‌లోని వివరాలు మీకోసం వరుస రోజుల్లో అందిస్తున్నాం...

మమ్మల్ని మన్నించండి బాబు గారు.

37. అమరావతి నుంచి అనంతపురం ఎక్స్ ప్రెస్ వే నిర్మాణానికి కృషి చేశారు.




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

38. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ప్రయాణీకులకు ఉపయోగపడే విధంగా బస్టాండ్ల పునరుద్దరణ చేశారు.



మమ్మల్ని మన్నించండి బాబు గారు.

39. దేశంలోనే అటవీ విస్తీర్ణం పెంపుదలలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దారు.



మమ్మల్ని మన్నించండి బాబు గారు.

40. ఆంధ్ర ప్రదేశ్ సెక్రటేరియేట్, హై కోర్టు, అసెంబ్లీ భవనాలు అమరావతిలో నిర్మించారు.



మమ్మల్ని మన్నించండి బాబు గారు.

41. ఏపీ ప్రజలు అందరు పండుగలు సంతోషంగా జరుపుకోవడానికి హిందువుల పండుగ అయినా సంక్రాంతికి చంద్రన్న కానుకలు, ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా, క్రిస్టియన్ సోదరులకు క్రిస్టమస్ గిఫ్ట్ ఇచ్చారు.



మమ్మల్ని మన్నించండి బాబు గారు.

42. గ్రామాల్లో వేలాది కిలోమీటర్లు CC రోడ్లు నిర్మించారు, స్మశాన వాటికలు నిర్మించారు.




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

43. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కిలోమీటర్లు రోడ్లను అద్దాల్లాగా తీర్చి దిద్దారు



మమ్మల్ని మన్నించండి బాబు గారు.

45. ఎస్సీ, ఎస్టీ, బీసీ సోదరులకు పనిముట్లు కోసం, వ్యాపారాల కోసం లోన్లు ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారు.




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

46. రాష్ట్రంలో దాదాపు కోటి మంది డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ పథకం ద్వారా ఒకొక్కరికి 10,000 రూపాయలు చొప్పున ఇచ్చారు.



- ఒక్కో రైతుకు జగన్ ఐదేళ్ల పాలనలో రూ.30 వేలు ఎగనామం
- చంద్రన్న పాలనలో రైతురుణమాఫీ, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రూ.21వేల కోట్ల లబ్ధి
- టీడీపీ వ్యవసాయాన్ని పండగ చేయగా, జగన్‌రెడ్డి వ్యవసాయాన్ని దండగ చేశారు
- టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ




**గుంటూరు పశ్చిమ (చైతన్యరథం):** రాష్ట్రంలో జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, రైతు భరోసా పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులను దగా చేసిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ అగ్రహం వ్యక్తం చేశారు. నాలుగున్నరేళ్లుగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోళ్లు, రైతులకు యంత్రపరికరాల పంపిణీలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారని, రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ.4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామంటూ రైతులను మోసం చేశారని మోహనకృష్ణ ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతు భరోసా పేరుతో రైతులను దగా చేస్తున్నారని, రైతు భరోసా కింద ఏడాదికి ఒకేసారి రూ.13,500 ఇస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి... అధికారంలోకి వచ్చిన అనంతరం ఇస్తున్నది కేవలం రూ.7,500 మాత్రమేనని, అది కూడా మూడు దఫాలుగా ఐదేళ్లలో కేవలం రూ.37,500 మాత్రమే ఇస్తున్నారని, కానీ రూ.67,500 ఇస్తున్నట్లు అబద్ధం చెబుతున్నారని అన్నారు. ఏడాదికి రూ.6 వేల చొప్పున ఐదేళ్లలో ఒక్కో రైతు రూ.30 వేల వరకు నష్టపోతున్నారని, కిసాన్ సమ్మాన్ నిధి కింద మూడు విడతల్లో కేంద్రం అందించే రూ.6 వేల సాయాన్ని జగన్ తన ఖాతాలో వేసుకుంటున్నారని మండిపడ్డారు. 64 లక్షల మందికి రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి... 53 లక్షలకు కుదించారని, 15.36 లక్షల మంది కౌలు రైతులకు ఇస్తామని చెప్పి.. లక్షన్నరకు కుదించడం మోసం కాదా? అని ప్రశ్నించారు. చంద్రన్న పాలనలో ఒక్క రైతు రుణమాఫీ,అన్నదాత సుఖీభవ పథకాల ద్వారానే సుమారు రూ.21 వేల కోట్ల లబ్ధి చేకూరిందని, చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి అయి ఉంటే.. 4, 5 విడతల రుణమాఫీ కింద ఒక్కొక్క రైతుకు రూ.40వేలు, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.15 వేలు చొప్పున రూ.75 వేలు కలుపుకుని మొత్తం ఐదేళ్లలో 1,15,000 వరకు లబ్ధి కలిగేదని, జగన్ ఇస్తోంది ఐదేళ్లలో కేవలం రూ.37,500 మాత్రమేనన్నారు.

**రైతులకు కులాలు అపాదించిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది**

" రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2వ స్థానంలో ఉందని ఎన్సీఆర్బీ రిపోర్ట్ స్పష్టం చేసింది. ఇప్పటివరకు 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలోని రైతులపై రూ.1,91,970.26 కోట్ల రుణభారం ఉందని కేంద్రం స్పష్టం చేసింది. అత్యధిక రుణభారం ఉన్న రాష్ట్రాల్లో దేశంలోనే ఏపీ 2వ స్థానంలో నిలిచింది. రైతులకు కులాలు అపాదించిన చరిత్ర జగన్ రెడ్డిది. ఏ పంటకూ మద్దతు ధర లభించడం లేదు. ఆర్బీకేలు ఆర్భాటమే తప్ప రైతుకు ఒరిగిందేమీ లేదు. ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి విపత్తుల నిధి కింద ఆదుకుంటామని చెప్పి దగా చేశారు. ధాన్యం సేకరణను 35 లక్షల టన్నులకు కుదించారు. చంద్రన్న వ్యవసాయాన్ని పండగ చేయగా, జగన్ రెడ్డి వ్యవసాయాన్ని దండగ చేశారు." అని మన్నవ మోహనకృష్ణ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

# చిత్తూరు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించండి!

- జిల్లాలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మొద్దు నిద్ర వీడండి!
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం



**చిత్తూరు (చైతన్యరథం):** చిత్తూరు జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించాలని, జిల్లాలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు, మొద్దు నిద్ర వీడి రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. జిల్లాలో 65 మండలాల్లో తీవ్రమైన కరువు పరిస్థితి నెలకొని ఉందని, రైతులు దుర్భిక్షమైన పరిస్థితుల్లో అప్పులపాలై పోతున్నా కనీసం రైతుల్ని పరామర్శించే సమయం నాయకులకు లేకపోవడం దుర్మార్గమన్నారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతుల్ని పరామర్శించి, వారి కష్టసుఖాలు తెలుసుకునే నాయకుడు అధికార పార్టీలో కరువయ్యారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వేరుశనగ పంట, మామిడి, టమోటా, వరి ఇతర ఉద్యాన పంటలు కరువు కారణంగా పూర్తిగా దెబ్బతిన్నాయని, పంటలు దెబ్బతిని రైతులు ఇబ్బందుల్లో ఉంటే రైతులను కనీసం పట్టించుకునే పాపాన పోలేదన్నారు. రైతులకు ధరల స్థిరికరణ నిధి, ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తామని గొప్పలు చెప్పిన జగన్ రెడ్డి... అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ హామీలను గాలికొదిలేశారని అన్నారు.

రాష్ట్రంలో కరువు పరిస్థితులు కారణంగా చాలామంది రైతులు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని, చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు.

చిత్తూరు జిల్లా వ్యాప్తంగా కరువు కోరల్లో చిక్కుకుపోయిందని, రాష్ట్రంలో నెలకొన్న దుర్భిక్షమైన పరిస్థితుల గురించి, కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి సాయం కోరే సత్తా వైసీపీ ఎంపీలకు లేకపోవడం బాధాకరమన్నారు. చిత్తూరు జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- ఎంహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి



**అనంతపురం (చైతన్యరథం):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టపర్తి పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎక్కడ బహిరంగ సభ అడ్డుకుంటారో అని ముందస్తుగా జిల్లా నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు పోలీసులు. ఈ సందర్భంగా పామిడి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు బహిరంగ సభను అడ్డుకుంటారు అని అనంతపురం పార్లమెంట్ రైతు సంగం అధ్యక్షులు ఎంహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డిని మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరాని, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవని,అనంతపురం విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్న కుమార్‌ని ముందుగా అరెస్టు చేసి పామిడి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డి నువ్వు జిల్లాకు చేసిన మేలు ఏంటో చెప్పి మా జిల్లాకు రావాలని, ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితి లో లేరని అక్రమ అరెస్టుతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు..

# ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడానికి అన్నా క్యాంటీన్



- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట (చైతన్యరథం) :** ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడంలో భాగంగాపేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం వద్ద సుమారు 9 నెలల కాలం నుండి ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం కిర్లంపూడి మండలం కిర్లంపూడి గ్రామానికి చెందిన క్లస్టర్ ఇంచార్జ్ కుర్ల చిన్నబాబు ఆర్థిక సహాయంతో సమకూర్చిన భోజనాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం నిర్వహించారు. అనంతరం అన్నా క్యాంటీన్ భోజనం చేసిన జ్యోతుల నవీన్ ఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని దాన్ని నిజం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, దాపర్తి సీతారామయ్య, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు జ్యోతుల సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వ్యవసాయ శాఖను మూసేసిన జగన్‌రెడ్డి

- తెదేపా నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, మడకశిర నియోజకవర్గం ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర (చైతన్యరథం):** రాష్ట్రంలో వ్యవసాయ శాఖను మూసివేసి రైతుల సమస్యను మర్చిపోయి సీఎం జగన్ పాలిస్తున్నారని కరువు బృందం వ్యవసాయ స్టీరింగ్ కమిటీ సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,ప్రత్తిపాటి పుల్లారావు, రామకృష్టారెడ్డి రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిమాజీ మంత్రి కాల్వ శ్రీనివాస్, హిందూపురం పార్లమెంటు అధ్యక్షులు బికే పార్థసారథి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మడకశిర నియోజకవర్గం, కళ్యాణదుర్గం ఇంచార్జి ఉమామహేశ్వరనాయుడు, సోమవారం మడకశిర మండలం కోడిగానిపల్లి సమీపంలో ఎండి పోయిన వేరుశనగ పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గత తెదేపా ప్రభుత్వం వయంలో ఇరిగేషన్ కోసం 63 వేల కోట్ల రూపాయలు వ్యయం చేస్తే ప్రస్తుత ప్రభుత్వం 20,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది టుమారో 60 శాతం వర్షపాతం లోటున్న కేంద్రం నుంచి నిధులు తెప్పించుకోలేని అసమర్థ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు పులివెందుల పార్థసారథి రెడ్డి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు భక్తర్, జడ్పీటీసీ ఉమేష్,అన్ని మండలాల కన్వీనర్లు మద్దనకుంటప్ప దాసిరెడ్డి మనోహర్, లక్ష్మీనారాయణ, కుమార్ స్వామి గణేష్, మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపిలు, సర్పంచ్ లు,కౌన్సిలర్లు,మాజీ ఎంపీటీసీలు మాజీ కౌన్సిలర్ లు, మాజీ సర్పంచ్ లు,జిల్లా, నియోజకవర్గ, మండల అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక నాయకులు శ్రీనివాస్,వడ్డే శ్రీనివాస్, ఉగ్రేపల్లి మంజు, దాబా రంగానాథ్, రంగదామా, పాండప్ప, రామాంజనేయులు, మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే కేసులు, పోరాడితే అరెస్టులా?

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ

**పెనుకొండ (చైతన్యరథం):** నియోజకవర్గం పెనుకొండ పట్టణంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహకా కార్యదర్శి సవితమ్మ, టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టపర్తి పర్యటన భాగంగా సీఎం గో బ్యాక్ సీఎం డౌన్ డౌన్ అంటూ నల్ల బెలూన్‌లతో ఎన్టీఆర్ సర్కిల్లో నిరసన తెలియజేస్తుండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అసలైన రాయలసీమ ద్రోహి ఎవరైనా ఉన్నారంటే అది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఉత్తుత్తి బటన్‌లో నొక్కడానికి జగన్ రెడ్డి కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చు చేసి నేడు పుట్టపర్తికి రావడం దుర్మార్గం.రాయలసీమకు ఏమి చేశావని అంటూ మండిపడ్డారు.



# వస్తినమ్మా.. వెళ్తినమ్మా అన్నట్టు ఉంది సీఎం జగన్ వ్యవహారం

- పగటిపూట 9గంటలు విద్యుత్ ఇస్తున్నారా ఎక్కడో చూపించండి
- పచ్చి అబద్దాల ముఖ్యమంత్రి ఈ జగన్మోహన్ రెడ్డి
- సీఎం పర్యటనపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత
- ఆత్మకూరులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల సునీత



జిల్లాలో తీవ్ర కరవు పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ వస్తున్నారంటే.. రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కానీ ఆయన రావడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. వస్తినమ్మా.. వెళ్తినమ్మా అన్నట్టు ఉంది సీఎం జగన్ వ్యవహారం అని ఆమె ధ్వజమెత్తారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రంలో మంగళవారం ఆమె బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీసీ కాలనీలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా వెళ్లి టిడిపి ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అందులో ఉన్న ఆరు పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. ఈ పథకాల వల్ల ఏ ఇంట్లో ఎంత లబ్ధి జరుగుతుందన్నది పూర్తిస్థాయిలో వివరించారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పెట్టుబడి సాయం కింద ఒక సంవత్సరానికి 20వేల రూపాయలు ప్రత్యేకంగా అందిస్తామని సునీత అన్నారు. ప్రస్తుతం సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వంతో కలిపి ఇస్తున్నది కలిపి 15వేల రూపాయలు మాత్రమేనని ఆమె విమర్శించారు. అది కూడా కేవలం కొద్ది మందికి మాత్రమే ఇస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు మూడు ప్రత్యేకమైన పథకాలు అందిస్తామని తెలిపారు. ఇందులో ప్రతినెల 15వందల రూపాయలు ఆర్థిక సాయం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ అమ్మకు వందనం పేరుతో ఆర్థిక సాయం చేయనున్నట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం కూడా కల్పిస్తామన్నారు. మరోవైపు సీఎం జగన్ పర్యటనపై ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ జిల్లాకి రావడం వల్ల ఏంటి ప్రయోజనం అని ప్రశ్నించారు. 4వేల రూపాయలు అకౌంట్లో వేయడానికి ఇంత ఖర్చు చేయాలా అని నిలదీశారు. పైగా రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రతిపక్షాలను అణిచివేసే విధంగా ఎక్కడికి అక్కడ అరెస్టులు చేసి.. మీరు పర్యటనలు చేసుకుంటారా అంటూ ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి చాలామంది ముఖ్యమంత్రులు అయ్యారని కానీ ప్రతిపక్షాలను ఇంతగా నిలువరించే ముఖ్యమంత్రిని చూడలేదని సునీత అన్నారు. జిల్లాలో కరువు పరిస్థితుల కారణంగా రైతులు పంటలు కోల్పోయి కన్నీరు పెట్టుకుంటున్నారని కనీసం ఇలాంటి సమయంలో అయినా వారికి ఊరట కలిగించే విధంగా ఒక ప్రకటన కూడా చేయలేదని విమర్శించారు. కనీసం పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్న ప్రకటన కూడా చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఉండటం వల్ల ఏ వర్గానికి ఉపయోగం లేదన్నారు. మరోవైపు పగటిపూట తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం జగన్ నిండు సభలో పచ్చి అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం నాలుగైదు గంటలు విద్యుత్ కూడా అందక వేలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయని అన్నారు. రైతుల విషయంలో ఇంకా ఎన్నిసార్లు ఇలా అబద్దాలు చెబుతారని ఆమె నిలదీశారు. ఇప్పటికైనా క్షేత్ర స్థాయికి వచ్చి రైతులకు జరిగిన నష్టాన్ని తెలుసుకోవాలని సూచించారు..

# ఏపీని కేసీఆర్‌కు అమ్మేద్దామని చూస్తున్న జగన్

- రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చిన కన్నా లక్ష్మీనారాయణ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మాజీ మంత్రి, టీడీపీ నేత కన్నా లక్ష్మీ నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేసీఆర్‌కు అమ్మేద్దామని జగన్మోహన్‌రెడ్డి చూస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించి.. రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఎన్జీ రంగా 123 జయంతి సందర్భంగా టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ గుంటూరు జిల్లా బృందావన్ గార్డెన్స్‌లోని విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ... "2019 ఎన్నికల్లో జగన్ ప్రజల్ని మోసం చేసి గెలిచారు. ఆ తర్వాత జగన్ రాష్ట్రాన్ని ఎంతలా దోచుకున్నారో ప్రజలు గమనించారు. అందుకే గతకొన్ని నెలలుగా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేసి గెలవాలని చూస్తున్నారు. కాబట్టి ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా.. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించి రాష్ట్రాన్ని కాపాడుకుందాం. సాగర్ ఎడమ కాలువ ద్వారా 40 రోజులుగా తెలంగాణకు నీరు వెళ్తున్నా.. సీఎం నోరు విప్పటం లేదు. ఇప్పటికే హైదరాబాద్లో మన రాష్ట్ర ఆస్తులు పోగొట్టారు... మళ్లీ గెలిస్తే ఈ ఆంధ్రప్రదేశ్ ను కేసీఆర్ కు అమ్మేద్దామని జగన్ చూస్తున్నారని కన్నా లక్ష్మీనారాయణ దుయ్యబట్టారు.



# సీఎం జగన్ జిల్లాకు రావడం వలన ఏంటి ప్రయోజనం



- ప్రతిపక్షాలపై విమర్శలు, పచ్చి అబద్దాలతో జగన్ ప్రసంగం సాగింది
- రైతులకు మంచి చేసి ఉంటే.. ప్రతిపక్షాలను ఎందుకు అడ్డుకున్నారు
- జగన్ పర్యటనపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లాకు రావడం వలన రైతులకు అదనంగా ఒనగూరిన ప్రయోజనం ఏంటి అని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రశ్నించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన ధర్మవరం రూరల్ మండలం మల్కాపురం, నాగులూరు గ్రామాల్లో పర్యటించారు. స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. మేనిఫెస్టోలో ఉన్న ఆరు పథకాల గురించి ప్రతి ఇంటి వద్ద వివరించారు. ఏ ఇంట్లో ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు.. ఎంత ప్రయోజనం జరగనుందన్నది వివరించారు. ముఖ్యంగా రైతన్నకు పెట్టుబడి సాయం కింద ఒక సంవత్సరానికి 20వేల రూపాయలు అందిస్తామని ఈ సందర్భంగా శ్రీరామ్ హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలో ఉన్న సమయంలో వచ్చిన లబ్ధికంటే రానున్న రోజుల్లో మరింత ఎక్కువగా సహాయం అందించే పథకాలు ఈసారి మేనిఫెస్టోలో ఉన్నాయని ఆయన చెప్పారు. మహిళలు, నిరుద్యోగులు, బీసీలకు మేలు చేకూర్చే విధంగా మేనిఫెస్టో రూపొందించబడిందని శ్రీరామ్ గ్రామస్తులకు వివరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి స్థానికులు శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. తమ సమస్యల గురించి అధికార పార్టీ నేతల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులు తీవ్ర కష్టాల్లో ఉన్నారన్నారు.

ముఖ్యంగా వేరుశనగ పంట సాగు చేసిన రైతులకు కనీసం పెట్టుబడి కూడా రాలేదని.. చాలామంది పంటను మధ్యలోనే తొలగించుకున్నారన్నారు. మరికొందరు పంటలు కూడా వేయలేని పరిస్థితి ఉందన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో జిల్లా అంతట కరవు పరిస్థితులు అమ్ముకున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో సీఎం జగన్ జిల్లాకు రావడం పట్ల రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. కానీ ఆయన వచ్చి రైతులకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రతిపక్షాలను తిట్టడం తాను బటన్ నొక్కి నిధులు విడుదల చేస్తున్నానని అరిగిపోయిన రికార్డు వేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు గతంలో ఎప్పుడూ చూడని విధంగా కరవు పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి ఊరట కలిగించే విధంగా ఒక ప్రకటన చేయకపోవడం బాధాకరం అన్నారు. రైతులకు సంబంధించిన కార్యక్రమం కోసం జిల్లాకు వచ్చి రైతుల పరిస్థితి గురించి మాట్లాడకపోవడం జగన్ నైజానికి నిదర్శనంగా కనిపించిందన్నారు. పైగా రైతు సమస్యలను విన్నవించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తే వారిని ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధించారన్నారు. ప్రతిపక్షాలు అంటే సీఎం జగన్ కు ఎందుకు అంత భయం అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి దారుణమైన ప్రభుత్వంపై రైతులే కాకుండా అన్ని వర్గాల వారు ఆగ్రహంగా ఉన్నారని.. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా వారికి బుద్ధి చెప్తారన్నారు.

# - సురేష్ అబద్దాలు చెప్పటం మాని ఇకనైనా వాస్తవాలు మాట్లాడాలి: గూడూరి ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం చైతన్యరథం: పదవి కోసం తాడేపల్లి ప్యాలెస్‌కి బానిసగా మారి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన మంత్రి ఆదిమూలపు సురేష్ బహుజనుల రాజ్యాధికారం గురించి మాట్లాడటం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, గూడూరి ఎరిక్షన్ బాబు మండిపడ్డారు. మంగళవారం యర్రగొండపాలెంలోని తన నివాసంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న యర్రగొండపాలెం నియోజకవర్గంలో కీలక పదవులన్నీ రెడ్డి సామాజికవర్గానికి కట్టబెట్టి సురేష్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను రాజకీయంగా అణచివేస్తున్నారు. ఏఎంసీ చైర్మన్ సహా, 5 మండలాల వైసీపీ పార్టీ అధ్యక్ష పదవులు రెడ్డి సామాజికవర్గానికి కట్టబెట్టారన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలను సురేష్ ఓట్ బ్యాంకుగానే చూస్తున్నారు తప్ప వారిని కనీస మనుషులుగా కూడా చూడటం లేదని ఆరోపించారు. వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తీవ్ర అన్యాయం జరిగింది. దళితులు తనకు..తనప్రభుత్వానికి సలహాదారులుగా పనికిరారని.. దళితుల్లో మేథావులు లేరని జగన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా దళితుల్ని అవమానించాడు. దళితుల మేనమామనంటూ నాలుగేళ్లలో 4వేల మంది దళితబిడ్డలకు నాణ్యమైన విద్యను దూరం చేశారు. చంద్రబాబు దళితులకోసం తీసుకొచ్చిన 27 పథకాల్ని జగన్ రెడ్డి రద్దుచేశాడు. లక్షలాది దళిత యువతకు ఉపాధి కల్పించే అనేక మంచి పథకాల్ని నిర్దాక్షిణ్యంగా తొలగించాడు. వైసీపీ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అఘాయిత్యాలు నిత్యకృత్యమయ్యాయి. డాక్టర్ సుధాకర్ నుంచి శ్యామ్ కుమార్ వరకు



దళితజాతిపై జరిగిన ప్రతి దాడి.. ప్రతి ఘటన జగన్ దళితవ్యతిరేక పాలనకు నిదర్శనం అని అన్నారు. దళిత యువకుడిపై మూత్రంపోస్తే .. దళిత మంత్రులు, ముఖ్యమంత్రి స్పందించరా? మంత్రి సురేష్ అబద్దాలు చెప్పటం మాని ఇకనైనా వాస్తవాలు మాట్లాడాలి. లేకుంటే దళిత సమాజం క్షమించదని ఎరిక్షన్ ధ్వజమెత్తారు.

## - అధికార పార్టీ నేతలపై మండిపడ్డ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

కరవు కోరల్లో చిక్కుకుని అల్లాడుతున్న రైతన్నను కనీసం పలకరించే తీరిక కూడా అధికార పార్టీ నేతలకు లేదని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండిపడ్డారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, వర్షాలు సకాలంలో కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం గొనసపూడి నుంచి ఏలూరి సాంబశివరావు మహాపాదయాత్ర చేపట్టారు. ఇంకొల్లు మండలం పావులూరు వరకు 20 కిలోమీటర్ల మేర ఈ పాదయాత్ర సాగింది. పాదయాత్రలో అడుగడుగునా ఏలూరికి హారతులతో మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... సీఎం జగన్ కు చిత్తశుద్ధి ఉంటే కష్టాల్లో ఉన్న రైతులను పరామర్శించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ వేలాది మంది పోలీసులను పెట్టుకొని పరదాల మాటున ఉండి



పర్యటనలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. మళ్లీ పథకాల పేరుతో రైతులను మభ్యపెట్టే విధంగా ప్రకటనలకే పరిమితమయ్యారని అన్నారు. రాష్ట్రంలో కరవు తాండవిస్తున్నా రైతులను పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు.

పెనుకొండ నియోజకవర్గంలో

# టీడీపీ వ్యవసాయ స్టీరింగ్ కమిటీ పర్యటన

- ఎండిన పంటలు పరిశీలించిన సభ్యులు
- రైతులకు భరోసా కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని మండిపాటు

రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరవు, దుర్భిక్ష పరిస్థితులు, జగన్ ప్రభుత్వ అసమర్థ నీటి యాజమాన్య నిర్వహణతో పంటలు ఎండిపోతున్న పరిస్థితులపై అధిష్ఠానం కార్యాచరణ కోసం నివేదిక సిద్ధం చేయడానికి తెలుగుదేశం పార్టీ వ్యవసాయ స్టీరింగ్ కమిటీ అధ్వర్యంలో మూడోవ రోజు శ్రీసత్యసాయి జిల్లా, పెనుకొండ నియజకవర్గం, రొద్దం మండలంలోని, చోళేమర్రి క్రాస్లో శేషాపురంలో వేరుశనగ పంటకు సాగునీరు అందకపోవడంతో బీటలు వారీ పంట ఎండిపోయిన పరిస్థితిలో ఆ పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధిత రైతులను పరామర్శించి, వారు పడుకున్న కష్టాలను అడిగి తెలుసుకుని, భరోసాను కల్పించారు. ఈ సందర్భం గా రైతులు పడుతున్న కష్టాలను, జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పడుతున్న ఇబ్బందులు, బాధలను స్టీరింగ్ కమిటీ సభ్యుల ముందు తమ అవేదనను వ్యక్తం చేశారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఖరీఫ్లో లో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పంటలన్నీ ఎండిపోయాయి. రూ.1500 కోట్ల మేర రైతులు నష్టపోయారు. 10 లక్షల ఎకరాల్లో వేరుసెనగ సాగయ్యేదని, ప్రస్తుతం 5.22 లక్షల ఎకరాల్లో సాగైంది. ప్రభుత్వ సాయం లేక రైతు పంటలు పండించలేని పరిస్థితి ఉందని, పంట నష్టపోయిన రైతులకు భరోసా కల్పించడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైంది. ఉమ్మడి జిల్లాలో పంటలన్నీ ఎండి, కనీసం మేత కూడా తక్కని పరిస్థితి.



ముఖ్యమంత్రి జగన్ వేరుసెనగ రైతును ఆదుకుంటామని ఎందుకు హామీ ఇవ్వడం లేదు. వైకాపా ఎమ్మెల్యేలు ఏ మాత్రం పట్టించుకోకపోవడం దారుణం. జిల్లాలో మంత్రి ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. కనీసం ఎండిపోయిన పంటను ఎక్కడైనా పరిశీలించారా? అని టీడీపీ స్టీరింగ్ కమిటీ సభ్యులు నిలదీశారు. రైతులను పరామర్శించిన వారిలో తెలుగుదేశం పార్టీ రైతు స్టిరింగ్ కమిటీ సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, ప్రత్తిపాటి పుల్లారావు, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు మరియు పెనుకొండ మాజీ శాసనసభ్యులు, బికె పార్ధసారథి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, కల్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాదినేని ఉమామహేశ్వర నాయుడు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు శివసాంబి రెడ్డి, రైతు నాయకులు, టీడీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## టీడీపీతోనే బీసీలకు సరైన న్యాయం!

- ఏం సాధించారని వైసీపీ నేతలు బస్సు యాత్ర చేపడుతున్నారు?
- కర్నూలులో బుధవారం టీడీపీ ఆధ్వర్యంలో బీసీ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం

బీసీలకు తెలుగుదేశంపార్టీలోనే సరైన న్యాయం జరిగిందని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీటీ నాయుడు అన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం బీసీ నాయకులతో.. రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికి వైసీపీ మినహా అన్ని రాజకీయ పార్టీల నేతలు హాజరవుతారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించడం వల్ల 16,800 మంది బీసీలు రాజకీయ పదవులకు దూరం అయ్యారని వివరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడచినా.. బీసీ కులగణన ఎందుకు చెయ్యలేదని బీటీ నాయుడు ప్రశ్నించారు. బీసీలకు ఏం న్యాయం చేశారని ముఖ్యమంత్రి జగన్ సామాజిక చైతన్య బస్సుయాత్ర నిర్వహిస్తున్నారని నిలదీశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రికి సలహాదారులుగా ఉన్న వారిలో దాదాపు 90 శాతం మంది ఒకే వర్గానికి చెందినవారే ఉన్నారని మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తెలిపారు.



# రైతుల ఆందోళనను గాలికి వదిలేసిన వైసీపీ ప్రభుత్వం

- జగ్గయ్యపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి
- టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

మండలంలోని పత్తి, మిర్చి, వరి తదితర పంటల సాగుచేసిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది, విత్తనం దగ్గర నుంచి ఎరువులు మందులు, నాట్లు కలుపులు తీసి వరికి 40,000, పత్తికి 50,000 మిర్చికి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టి చివరకు సాగునీరు అందక నానా ఇబ్బందులు పడుతున్న రైతులను ఈ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని ప్రకృతి వైపరీత్యాల క్రింద నిధిని ఏర్పాటు చేస్తామని పంటల భీమా పథకాన్ని కల్పిస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన వాటిని విస్మరించి కనీసం రైతులకు సాగునీరు అందించలేని ఈ ప్రభుత్వం విధానాలను గ్రహించిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, రైతు సంఘం నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి జగ్గయ్యపేట మండలంలో రెడ్డి నాయక్ తండ, అన్నవరం గ్రామాలలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ.. రైతుల ఆందోళనను వైయస్సార్ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. జగ్గయ్యపేట మండలం లో రెడ్డినాయక్ తండాలో 40 సంవత్సరాల క్రితం ఉన్న స్కీం పట్టించుకోకుండా సాగునీరు అందకపోవడం వల్ల జగ్గయ్యపేట మండలంలో సుమారు వరి 200 ఎకరాల్లో 150 ఎకరాల సుమారు పంట ఎండిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఇంకా ఇతర పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి అన్నారు. మోటర్లు పెట్టి సాగునీరు పంట పొలాలకు ఇవ్వాలన్నా సరిపడా కరెంటు ఇవ్వలేని పరిస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉంది అన్నారు. మొన్న క్యాబినెట్ సమావేశంలో కనీసం రైతుల గురించి ఆలోచించని జగన్ ప్రభుత్వం రైతులను కల్లబొల్లి మాటలతో మోసం చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి వారి తాబేదారులకు లంచం చేకూర్చడంలో ఉన్న ఉత్సాహంలో 10% అయినా రైతులు పై పెట్టాలన్నారు. జగ్గయ్యపేట మండలంలో



జరిగిన పంట నష్టాన్ని అధికారులు వెంటనే సర్వే చేసి వారికి పంట నష్టం చెల్లించాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

రాజ్‌గోపాల్ తాతయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల రైతులకు కంట కన్నీరు మిగిలింది అన్నారు. మిర్చి, వరికి రైతులు పెట్టుబడి పెట్టి నీరంధక నష్టపోయారన్నారు. చంద్రబాబు నాయుడు హయంలో ముత్యాల స్కీమ్ శంకుస్థాపన చేసి రైతులకు సాగునీరు అందించాలని కృషి చేస్తే ఈ ప్రభుత్వం స్కీం స్థలాన్ని వేదాద్రి కి మార్చి పనులు ఆపు వేయడం వల్ల రైతులు సాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో కంచెల వేదాద్రి స్కీం ఆగిపోవడం జరిగింది. బూదవాడలో నెట్టెం రఘురాం హయంలో స్కీమ్ ఏర్పాటు చేశారు. నిధులు లేవని వంకచూపి వైసిపి ప్రభుత్వం స్కీం ఆపివేయడం జరిగిందన్నారు. నిర్లక్ష్యం, సరైన ఆలోచన లేకపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టం చవి చూస్తున్నారన్నారు. జగ్గయ్యపేట మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి రైతులను పూర్తిగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొలారు సత్యనారాయణ ప్రసాద్, కట్టా వెంకట నరసింహారావు, గద్దం హుస్సేన్ (ఏసుబాబు), కానూరి కిషోర్, కసుకుర్తి శ్రీనివాసరావు, అమ్మనబోయిన రాణి, అడుసుమల్లి ప్రభాకర్, డోగుపర్తి విష్ణు, నల్లపాటి లింగేశ్వర రావు,బెల్లంకొండ రాము, వంకాయలపాటి శ్రీనివాసరావు, చిల్లా సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

- నెల్లూరులో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం
- టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు

వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని 46,47వ డివజన్ పరిధిలోని చిన్నబజార్, గిడ్డంగి వీదిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేసి టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని 2024 ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి వస్తే భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల్లో భాగంగా మహానాడు వేదికగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికీ నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ వంటి పథకాలు టీడీపీ అమలు చేయబోతుందన్నారు. వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసిందేమిలేదన్నారు. సంక్షేమం పేరుతో పేదల్ని మోసం చేస్తున్న జగన్ రెడ్డి... ఐదు రూపాయాలు ఇచ్చి వంద రూపాయాలు దోచుకుంటున్నారని అన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా దాడులకు, హత్యలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేశారని అన్నారు. వైసీపీ పాలనపై విసిగిపోయిన ప్రజలు టీడీపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని 2024లో టీడీపీ అధికారంలో రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్, కల్వకుంట భాస్కర్, అబ్దుల్ రెహమాన్, సిద్దకళాచారి, సాయిక్రిష్ణ, భవాని అశోక్, కరమల ప్రభు, మాదవాచారి, అంగడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ, జనసేన నాయకులు అరెస్ట్

- మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు అరెస్టు చేసిన అంగర స్టేషన్ కి తరలింపు

కేశవరం గ్రామంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించేందుకు వెళుతున్న తెలుగుదేశం జనసేన నాయకులను మంగళవారం ఉదయం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. వందలాదిగా పోలీసులు మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు నీ మండపేట నియోజకవర్గం జనసేన ఇన్చార్జి వేగుళ్ల లీలా కృష్ణ అంగర గ్రామంలో వారి వారి ఇళ్లల్లో నిర్బంధించారు. అనంతరం శాసనసభ్యులు జోగేశ్వరరావు మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు వరప్రకాష్ జనసేన ఇన్చార్జి లీలా కృష్ణ, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బందారు శ్రీనివాస్ లను అరెస్ట్ చేసి అంగర పోలీస్ స్టేషన్ కి తరలించారు.



# అక్రమ ఓట్లపై తగిన చర్యలు తీసుకోవాలి

- టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ

నియోజకవర్గ ఓటర్ల జాబితా లో జీరో డోర్ నెంబర్ పై వున్న ఓట్లను పరిశీలించి, అక్రమ ఓట్లపై తగిన చర్యలు తీసుకోవాలని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన వర్మ అన్నారు. బాపట్ల నియోజకవర్గ ఈఆర్ఓ,ఆర్ డి ఓ గంధం రవీందర్ కి కు వినతి పత్రం సమర్పించి,తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గోలపల శ్రీనివాస రావు, షేక్ ఫరిది మస్తాన్, కొల్లూరి వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే
# నక్సలిజం పెరుగుతుంది : ప్రధాని మోడీ

సూరజ్‌పూర్: దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ టెర్రరిస్టులు, నక్సలైట్లకు ధైర్యం పెరుగుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని సూరజ్‌పూర్‌లో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని పాల్గొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజానికి ముకుతాడు వేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. దేశంలో ఎక్కడ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా అక్కడ నక్సలైట్లు, టెర్రరిస్టులకు ధైర్యం పెరుగుతుంటుంది. రాష్ట్రంలో నక్సల్స్ హింసను అరికట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. అనేక మంది కార్యకర్తలను బీజేపీ కోల్పోయింది. కొద్ది రోజుల క్రితమే మా కార్యకర్త ఒకరిని కాల్చిచంపారు" అని మోదీ చెప్పారు. సర్గుజ డివిజన్‌లో మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల వ్యాపారం ఎక్కువగా ఉందని ఆయన అన్నారు. మన ఆడకూతుళ్లు నేరగాళ్ల టార్గెట్‌గా మారుతున్నారని, గిరిజన కుటుంబాల్లోని అనేక మంది అమ్మాయిలు మాయవుతున్నారని, దీనికి కాంగ్రెస్ వద్ద ఎలాంటి సమాధానం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ



బుజ్జగింపు రాజకీయాల వల్ల సర్గుజ ప్రాంతంలో పండుగలు చేసుకోవడం కూడా కష్టంగా ఉందన్నారు. భారత తొలి గిరిజన రాష్ట్రపతి అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతి కాకుండా చూసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిన మోదీ ఆరోపించారు. ఆదివాసీ కుటుంబానికి చెందిన ఒక మహిళ భారత రాష్ట్రపతి అవుతుందని ఎవరైనా ఊహించారా? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంతగా అడ్డుకునే ప్రయత్నం చేసినా ద్రౌపది ముర్ముకు ఆ గౌరవం కల్పించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఆదివాసీలపై ఖర్చు చేయడం వృథా అనుకోదని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసగించడం మినహా చేసిందేమీ లేదని మోదీ ఘాటు విమర్శలు చేశారు. యువత కలలను సాకారం చేయలేదని, మహదేవ్ పేరుతో ఒక స్కామ్ కూడా పాల్పడ్డారని ఆరోపించారు. మహదేవ్ బెట్టింగ్ స్కామ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోందని అన్నారు. "వాళ్ల ఖజానాలు నింపుకునేందుకు మీ పిల్లల్ని బెట్టింగ్‌లోకి దింపుతోంది. అలాంటి వాళ్లను (కాంగ్రెస్) మీరు క్షమిస్తారా?" అని మోదీ ప్రశ్నించారు. కాగా, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా నిర్వహిస్తుండగా, 20 నియోజకవర్గాల్లో తొలి విడత పోలింగ్ మంగళవారం ఉదయం 7 గంటలకు మొదలైంది. రెండో విడత పోలింగ్ నవంబర్ 17న జరుగనుంది. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

## 'ప్రళయ్' క్షిపణి ప్రయోగం విజయవంతం

న్యూఢిల్లీ: భారత రక్షణ శాఖ అమ్ములపొదిలో మరో అస్త్రం సిద్ధమవుతోంది. ఉపరితలం నుంచి ఉపరితలం పైకి ప్రయోగించే షార్ట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణి 'ప్రళయ్'ను మంగళవారం నాడు విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశా తీరప్రాంతంలోని అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి ఉదయం 9.50 గంటలకు ప్రళయ్ క్షిపణిని పరీక్షించినట్లు రక్షణశాఖ అధికారులు తెలిపారు. దేశ రక్షణావసరాలు, సరిహద్దుల్లో పటిష్ట భద్రత కోసం రూపొందించిన ఈ క్షిపణిని భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అభివృద్ధి చేసింది. ఇది 350 కిలోమీటర్ల నుంచి 500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదిస్తుంది 500 నుంచి 1000 కిలోల పేలోడ్‌ను తీసుకెళ్తుంది. ప్రళయ్ క్షిపణిని చైనా 'డాంగ్ ఫెంగ్ 12', ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా ఉపయోగించిన సికిందర్‌తో పోల్చవచ్చని రక్షణ శాఖ అధికారి ఒకరు తెలిపారు.





న్యూఢిల్లీ: కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ రాహుల్ గాంధీ గత ఏడాది చేపట్టిన తొలివిడత భారత్ జోడో యాత్ర విజయవంతం కావడం కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహాన్ని నింపింది. ఇదే ఉత్సాహంతో "భారత్ జోడో యాత్ర రెండో దశ"కు ఆ పార్టీ ముమ్మర సన్నాహాలు చేస్తోంది. ఈ ఏడాది డిసెంబర్, వచ్చే ఏడాది ఫిబ్రవరి మధ్యలో "భారత్ జోడో యాత్ర 2.0" మొదలయ్యే అవకాశం ఉంది. రాహుల్ గాంధీ గత ఏడాది సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో భారత్ జోడో యాత్రను ప్రారంభించి 2023 జనవరి 30న కశ్మీర్‌లో ముగించారు. 4,081 కిలోమీటర్ల మేర 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలు, 75 జిల్లాలు, 76 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఈ యాత్ర సాగింది. కాంగ్రెస్ పార్టీకి భారత్ జోడో యాత్ర కొత్త ఊపిరిలిచ్చింది. దీంతో 'భారత్ జోడో యాత్ర 2.0'కు ఆలోచన చేస్తున్నట్టు ఆ పార్టీ ఇటీవల ప్రకటించింది. ఈసారి ఈస్ట్ నుంచి వెస్ట్ వరకూ భారత్ జోడో యాత్ర నిర్వహించాలని ఇటీవల పునర్వ్యవస్థీకరించిన సీడబ్ల్యూసీ తొలి సమావేశం కోరింది. ఈ విషయాన్ని పరిశీలిస్తున్నట్టు పార్టీ సీనియర్ నేత పి.చిదంబరం తెలిపారు. రాహుల్ గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన తొలివిడత 'భారత్ జోడో యాత్ర'లో ఆయన 12 బహిరంగ సమావేశాల్లో, 100కు పైగా వీధి సమావేశాల్లో, 13 ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో విపక్ష పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు భారత్ జోడో యాత్రలో రాహుల్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనేతలు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ, శివసేన ఆదిత్య థాకరే, ప్రియాంక చతుర్వేది, సంజయ్ రౌత్, ఎన్‌సీపీ నేత సుప్రియా సూలే తదితరులు రాహుల్ యాత్రలో ఉత్సాహాన్ని నింపారు.

# బీహార్‌లో పేదలు ఎవరు..ధనవంతులు ఎవరంటే..!

### - సామాజిక, ఆర్థిక గణాంకాల విడుదల



పాట్నా: రాష్ట్రంలో ఇటీవల జరిగిన కులగణన ఆధారంగా ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితి పై డాటాను బీహార్ ప్రభుత్వం మంగళవారంనాడు విడుదల చేసింది. రాష్ట్ర అసెంబ్లీకి కూడా ఈ డాటాను సమర్పించింది. ప్రభుత్వం విడుదల చేసిన డాటా ప్రకారం, బీహార్‌లో జనరల్ కేటగిరిలో ఉన్న అగ్రవర్ణాలకు చెందిన భూమిహార్ల లో పేదరికం ఎక్కువగా ఉందని తేలింది. 27.58 శాతం భూమిహార్‌లు ఆర్థికంగా బలహీనంగా ఉన్నారు.

పేదరికంలో ఉన్నది ఎవరంటే...

భూమిహార్ సామాజికవర్గంలో 8,38,447 కుటుంబాలు ఉండగా, వీరిలో 2,31,211 మంది ఆర్థికంగా బలహీనంగా ఉన్న క్యాటగిరిలో ఉన్నారు. హిందూ అగ్రవర్ణాల్లో పేదరికం పరంగా బ్రాహ్మణ సామాజిక వర్గం రెండో స్థానంలో ఉంది. డాటా ప్రకారం 25.52 శాతం బ్రాహ్మణ కుటుంబాలు పేదరికంలో ఉన్నాయి. బీహార్‌లో 10,76,563 బ్రాహ్మణ కుటుంబాలు ఉండగా, వీరిలో 2,72,576 మంది పేదరికంలో ఉన్నారు. కాగా, పేదరికంలో రాజ్‌పుట్‌లు మూడో స్థానంలో ఉన్నారు. కులగణన నివేదిక ప్రకారం 24.89 శాతం రాజ్‌పుట్‌లు పేదరికంలో ఉన్నారు. రాష్ట్రంలో 9,53,447 రాజ్‌పుట్ కుటుంబాలు ఉండగా, వారిలో 2,37,412 కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నాయి. ఇదే సమయంలో, కాయస్థులు అత్యంత సంపన్న సామాజికవర్గానికి చెందిన వారుగా నిలిచారు. రాష్ట్రంలో కేవలం 13.38 శాతం కాయస్థులు మాత్రమే పేదరికంలో ఉన్నారు. బీహార్‌లో ఈ సమాజాకి వర్గానికి చెందిన వారు 1,70,985 కుటుంబాలు ఉండగా, వీరిలో 23,639 కుటుంబాలు పేదరికంలో ఉన్నాయి. ముస్లింలలోని షేక్, పఠాన్, సైయద్‌ల ఫైనాన్షియల్ అకౌంట్స్‌ను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. వీరిని అప్పర్ కాస్ట్‌గా పరిగణించారు. ప్రభుత్వ డాటా ప్రకారం షేక్ సామాజిక వర్గానికి చెందిన వారిలో 25.84 శాతం మంది పేదవారి కేటగిరిలో ఉన్నారు. షేక్ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు 10,38,880 కుటుంబాలు ఉండగా, వీరిలో 2,68,398 కుటుంబాలకు పేదరికంలో ఉన్నాయి. ఇదే సమయంలో పఠాన్ సామాజిక వర్గంలో 22.20 శాతం కుటుంబాలు పేదరికంతో బాధపడుతున్నారు. 17.61 శాతం సైయద్ కుటుంబాలు కూడా పేదరికంలో ఉన్నాయి.

# బైక్‌ను ఢీకొట్టిన కేంద్రమంత్రి కారు..!

### - టీచర్ మృతి.. విద్యార్థులకు తీవ్ర గాయాలు

నార్సింగ్‌పూర్ : కేంద్రమంత్రి ప్రహ్లాద్ పటేల్ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. మంత్రి కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో టీచర్ మృతి చెందగా.. ముగ్గురు



విద్యార్థులు గాయపడ్డారు. మంత్రి ఛింద్వారాలో ఓ కార్యక్రమాన్ని ముగించుకొని నార్సింగ్‌పూర్‌కు తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సింగోడి బైపాస్ సమీపంలోని ప్రైవేటు పాఠశాల నుంచి విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయుడు బైక్‌పై వస్తున్న సమయంలో మంత్రి కారు ఢీకొట్టింది. ఆ తర్వాత ఉపాధ్యాయుడితో పాటు విద్యార్థులను సైతం కేంద్రమంత్రి స్థానికుల సహాయంతో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఉపాధ్యాయుడు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఇదే ఘటనలో గాయపడ్డ ముగ్గురు చిన్నారులు నాగ్‌పూర్‌కు తరలించారు. ముగ్గురి చిన్నారుల్లో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ పటేల్ కాలికి సైతం స్వల్ప గాయమైంది. ప్రమాదం జరిగిన అనంతరం నార్సింగ్‌పూర్‌కు మరో వాహనంలో వెళ్లిపోయారు. అయితే, సంఘటనా స్థలంలో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు.



న్యూఢిల్లీ: ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల్లో భాగంగా మిజోరంలో మంగళవారం మొత్తం 40 స్థానాలకు జరిగిన పోలింగ్‌లో 77.04 శాతం పోలింగ్ నమోదయింది. సెర్చిప్ జిల్లాలో అత్యధికంగా రికార్డు స్థాయిలో 83.96 శాతం పోలింగ్ నమోదయిందని అధికారుల తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు ఎన్నికల ప్రధాన అధికారి లియాంజలా వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం 40 స్థానాలకు పోలింగ్ జరగగా 174 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాగా చత్తీస్‌ఘడ్‌లో మొదటి విడత కింద 20 స్థానాల్లో పోలింగ్ జరిగింది. 70.87 శాతం పోలింగ్ నమోదయింది. భారీ స్థాయిలో భద్రతా దళాలను మొహరించినప్పటికీ అక్కడక్కడా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సుక్మా జిల్లాలో నక్సలైట్లు జరిపిన కాల్పుల్లో నలుగురు జవాన్లకు గాయాలయినట్లు పోలీసులు తెలిపారు. చత్తీస్‌ఘడ్‌లో తొలి విడతో 20 స్థానాలకు ఎన్నికలు జరగగా 223 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. మొత్తం 90 స్థానాలు ఉండగా మిగిలిన 70 స్థానాలకు ఈనెల 17వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

ఇజ్రాయెల్‌లోని 80 మంది విదేశీ రాయబారులతో ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సోమవారం సమావేశమయ్యారు. 'ఈ యుద్ధం మీ యుద్ధం'.. మా విజయం మీ విజయంగా భావించి తమకు మద్దతు ఇస్తాయని మేము నమ్ముతున్నాము" అని నెతన్యాహు అన్నారు. టెల్ అవీవ్‌లోని కిర్యా (IDF ప్రధాన కార్యాలయం)లో జరిగిన సమావేశంలో నెతన్యాహు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు అక్టోబర్ 7న హమాస్ జరిపిన పాశవిక దాడిని ఎప్పటికీ మరచిపోలేరని అన్నారు. హమాస్ ఉగ్రవాద సంస్థకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధానికి మద్దతు ఇవ్వాలని నెతన్యాహు తెలిపారు.

"మనం చూస్తున్నది నాగరికత, అనాగరికత మధ్య విస్తృత యుద్ధం" అని నెతన్యాహు వారికి ఆరోపించారు. అనాగరికత ఉగ్రవాదం యొక్క అక్షం ద్వారా దారి తీస్తుంది. యాక్సిస్ ఆఫ్ టెర్రర్ ఇరాన్ నేతృత్వంలో ఉంది. ఇందులో హిజ్బుల్లా, హమాస్, హౌతీలు, వారి ఇతర సేవకులు ఉన్నారు. వారు మధ్యప్రాచ్యాన్ని, ప్రపంచాన్ని తిరిగి చీకటి యుగానికి తీసుకురావడానికి ప్రయత్నిస్తారు. వారు టార్పెడో చేయడానికి ప్రయత్నిస్తారు, శాంతి మరియు పురోగతి, మన అరబ్ పొరుగు దేశాలతో మన వర్ధమాన శాంతి ఒప్పందాలలో మేము కలిగి ఉన్న వాగ్దానానికి సంబంధించిన ఏదైనా పురోగతిని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తారు. వారు బలంగా ఉంటే, వారు ఓడిపోకపోతే, వారు ఈ ప్రక్రియను నిర్వీర్యం చేస్తారు, వారు మొత్తం మధ్యప్రాచ్యాన్ని దెబ్బతీస్తారు. మిడిల్ ఈస్ట్ టెర్రర్ అక్షానికి పడితే, యూరప్ తర్వాతి స్థానంలో ఉంటుంది, ఎవరూ సురక్షితంగా ఉండరు. ఇది స్థానిక పోరాటం కాదు. ఇది ప్రపంచ యుద్ధం. ఈ అక్షాన్ని ఓడించడమే ప్రధానమైన అవసరం" అని ఆయన అన్నారు.

మేము హమాస్‌ను ఓడిస్తాము. మేము హమాస్‌ను కూల్చివేస్తాము. మేము గాజా ప్రజలకు, మధ్యప్రాచ్యం లోని మొత్తం ప్రజలకు నిజమైన భవిష్యత్తు, వాగ్దానం, ఆశల భవిష్యత్తును అందిస్తాము. కానీ దీనికి విజయం



అవసరం, మనకు సంకల్పం ఉంది, అలా చేయగల శక్తి ఉందని నెతన్యాహు అన్నారు.

నేపాల్‌లో సంభవించిన భూకంపం పట్ల ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారని ఆయన ప్రతినిధి సోమవారం తెలిపారు. ఇటీవలే నేపాల్ నుండి తిరిగి వచ్చినప్పుడు, ఆతిథ్యం, దేశ ప్రజల స్ఫూర్తితో, సెక్రటరీ జనరల్ నేపాల్ ప్రభుత్వానికి, ప్రజలకు తన సంఘీభావాన్ని తెలియజేస్తున్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. "గుటెర్రెస్ ప్రధాన ప్రతినిధి స్టెఫాన్ దుజారిక్ అన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బాధితులకు ఆహారం, ఆశ్రయం, ఔషధంతో సహా సత్వర సహాయం అందించడానికి ప్రపంచ సంస్థ అధికారులతో కలిసి పనిచేస్తోందని డుజారిక్ చెప్పారు.

ప్రపంచ ఆహార కార్యక్రమం ప్రభావిత ప్రాంతాలకు ఆరు మెట్రిక్ టన్నుల ఆహారాన్ని పంపింది, ప్రభుత్వానికి లాజిస్టికల్ మద్దతును అందిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1,000 మంది ప్రజల ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి మందులు, సామాగ్రిని మోహరించింది. UNICEF 2,000 కంటే ఎక్కువ ఎమర్జెన్సీ షెల్టర్ సెట్‌లను పంపిణీ చేసింది, అదనంగా 3,000 సెట్‌లు అందుబాటులో ఉన్నాయి. కమ్యూనిటీ కిచెన్‌లకు మద్దతు ఇవ్వడానికి మరియు సహాయ ప్యాకేజీలను అందించడానికి UN మహిళలు మహిళా సమూహాలతో సహకరిస్తున్నారని తెలిపారు.

2015 నేపాల్‌లో 5.6 తీవ్రతతో వచ్చిన తర్వాత శుక్రవారం 6.4 తీవ్రతతో సంభవించిన అతిపెద్ద భూకంపం అని అన్నారు.

నేపాల్ అధికారుల ప్రకారం, మొత్తం 157 మంది మరణించినట్లు, 349 మంది గాయపడినట్లు నిర్ధారించబడింది, 17,529 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు, 17,792 ఇతరులు పూర్తిగా ధ్వంసమైనట్లు గుర్తించారు.

పోర్చుగల్ ప్రధాని ఆంటోనియో కోస్టా రాజీనామా చేశారు. ఆయన ప్రభుత్వంపై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు రావడంతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం ఆ దేశ అధ్యక్షుడిని కలిసిన అనంతరం ఈ నిర్ణయాన్ని వెలువరించారు. పోర్చుగల్ లిథియం మైనింగ్, హైడ్రోజన్ ప్రాజెక్టుల నిర్వహణలో అక్రమాలకు సంబంధించిన విచారణలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం ప్రకటించడం గమనార్హం. మరోవైపు, ప్రతిపక్షాలు సైతం ఆంటోనియో కోస్టా ప్రభుత్వం గద్దె దిగాలంటూ డిమాండ్ చేశాయి. ఆంటోనియా కోస్టా భారత మూలాలు ఉన్న వ్యక్తి. ఆయన తండ్రి ఆర్నాల్డో డా కోస్టా.. గోవాకు చెందినవారు.

అవినీతి వ్యవహారంలో దర్యాప్తులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ఆస్తులపై పలుమార్లు దాడులు జరిపిన పోలీసులు.. ప్రధాని ఆంటోనియో కోస్టా చీఫ్ ఆఫ్ స్టాఫ్‌ను అరెస్టు చేసినట్లు ప్రాసిక్యూటర్ కార్యాలయం మంగళవారం తెలిపింది. సోషలిస్టు పార్టీ సారథ్యంలో పోర్చుగల్ ప్రధానిగా ఆంటోనియో కోస్టా 2015 నుంచి అధికారంలో కొనసాగుతున్నారు.

ఆఫ్ఘన్ వలసదారులను పాకిస్థాన్ నుంచి బలవంతంగా ఖాళీ చేయించ వద్దని ఆఫ్ఘనిస్థాన్ లోని తాలిబాన్ ప్రభుత్వ తాత్కాలిక ఉప విదేశాంగ మంత్రి షేర్ మహ్మద్ అబ్బాస్ స్టానిక్‌జాయ్ అన్నారు. ఆఫ్ఘనిస్తాన్ భవిష్యత్తు ఆర్థిక అభివృద్ధిపై సోమవారం జరిగిన సమావేశంలో స్టానిక్‌జాయ్ మాట్లాడుతూ.. ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్ బలమైన రక్షణ శక్తి, పుష్కలంగా ఆయుధాలను కలిగి ఉందని అన్నారు.

ఆఫ్ఘన్ వలసదారులను బహిష్కరించడానికి పాకిస్తాన్ తీసుకున్న చర్యను ఆయన విమర్శించారు. ఇది పాకిస్తాన్ తాత్కాలిక ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం నుండి బహిష్కరణ సమయంలో ఆఫ్ఘన్ వలసదారుల ఆస్తులను పాకిస్తాన్ సైనికులు దోచుకుంటున్నారు.

ఆఫ్ఘన్ వలసదారుల నిష్క్రమణ కోసం ఐక్యరాజ్యసమితి, ప్రపంచం చేసిన డిమాండ్లను పాకిస్తాన్ పట్టించుకోలేదని, అయితే, ఈ వలసదారులను చాలా సంవత్సరాలుగా పాకిస్థాన్ అని విధాలుగా దోచుకుంటోందన్నారు.

నది జలలపై పొరుగు దేశాల హక్కులను



తాము గౌరవిస్తామని హామీ ఇచ్చారు.

తాలిబాన్లు దేశంలోని నీటిని నియంత్రించాలని నిర్ణయించుకున్నారని, అయితే పొరుగువారిని నాశనం చేయడానికి లేదా హాని చేయడానికి తాము ఆలోచించడం లేదన్నారు. కాందహార్ ప్రావిన్స్‌లోని ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఇప్పటికి 4,533 కుటుంబాలు, గత ఐదు రోజుల్లో పాకిస్తాన్ నుండి తిరిగి వచ్చారు. ఆఫ్ఘన్ శరణార్థులు దేశం విడిచి వెళ్లేందుకు అక్టోబర్ 31ని డెడ్‌లైన్‌గా పాకిస్థాన్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. దాదాపు 20 లక్షల మంది ఆఫ్ఘన్ శరణార్థులు పాకిస్థాన్‌ను విడిచిపెట్టాలని లేదా బలవంతంగా బహిష్కరించాలని గడువు విధించింది. చట్టపరమైన పత్రాలు లేని వారిని వెనక్కి పంపడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాకిస్తాన్ చెప్తోంది. అయితే శరణార్థులను పాక్ ప్రభుత్వం వేధిస్తున్నట్లు అబ్బాస్ స్టానిక్‌జాయ్ ఆరోపించారు.

6,500 మందికి పైగా ఆఫ్ఘనిస్తాన్ జాతీయులు ఆదివారం టోర్ఖమ్ సరిహద్దు ద్వారా పాకిస్తాన్‌ను విడిచిపెట్టారు, స్వదేశానికి తిరిగి వచ్చిన ఆఫ్ఘన్‌ల సంఖ్య 174,350 కంటే ఎక్కువగా ఉన్నారని పాకిస్తాన్ ఆధారిత డాన్ నివేదించింది. అయినప్పటికీ, ఉగ్రవాదం ఇప్పటికీ నిరంతర సవాలుగా ఉంది, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కోలేక పోతున్నందున, దాని ప్రభుత్వం ఇప్పుడు బలహీనమైన ఆఫ్ఘన్ శరణార్థుల జనాభా వైపు దృష్టి సారించింది. స్వచ్ఛంద స్వదేశానికి వెళ్లడంతో పాటు, చిన్న నేరాలకు పాల్పడి జైలులో ఉన్న ఆఫ్ఘన్ జాతీయులు కూడా బహిష్కరించబడుతున్నారని అధికారిక పత్రాలను ఉటంకిస్తూ డాన్ నివేదించింది.

## ఉపన్యాసాలు వద్దు.. సమాధానాలివ్వండి.. ట్రంప్‌పై న్యాయమూర్తి ఆగ్రహం

అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ న్యూయార్క్ ట్రయల్ కోర్టులో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఫ్యామిలీ బిజినెస్‌కు చెందిన కేసులో ఆయన జడ్జితో వాదించారు. ఓ కేసులో కోర్టు విచారణకు హాజరైన అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. జడ్జి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఉపన్యాసాలు ఇచ్చారు. దీంతో న్యాయమూర్తి చిర్రెత్తుకొచ్చి.. లెక్చర్లు ఇవ్వడం ఆపి, సమాధానం చెప్పండని అసహనం వ్యక్తం చేశారు. పదేపదే జడ్జిను తప్పుపట్టేందుకు ట్రంప్ ప్రయత్నించారు. సుమారు నాలుగు గంటల పాటు ట్రంప్.. కోర్టులో విచారణ ఎదుర్కొన్నారు. తానేమీ బ్యాంకులను మోసం చేయలేదన్నారు. ట్రంప్ సంస్థ తమ ఆస్తులను విలువను అధికంగా చూపి, బ్యాంకుల వద్ద నుంచి అధిక మోతాదులో రుణాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో ట్రంప్ సంస్థపై 250 మిలియన్ల డాలర్ల జరిమానా విధించాలని ప్రాసిక్యూటర్లు డిమాండ్ చేస్తున్నారు. మన్‌హటన్ ఫెడరల్ కోర్టురూమ్‌లో ఆయన విచారణ ఎదుర్కొన్నారు. ఫ్లోరిడాలోని మార్‌ఎ లాగో ఎస్టేట్, న్యూయార్క్‌లోని ట్రంప్ టవర్, స్కాట్‌లాండ్‌లోని గోల్ఫ్ కోర్స్ ప్రాపర్టీల విలువ ఎంతో చెప్పాలని



ప్రాసిక్యూటర్లు డిమాండ్ చేశారు. తన విలువ బిలియన్ల డాలర్లు ఉంటుందని ట్రంప్ కోర్టులో తెలిపారు. తన పర్సనల్ ఇమేజ్‌తో ప్రాపర్టీ ఆస్తుల విలువ పెరిగినట్లు చెప్పారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లిటిటా జేమ్స్ ఈ కేసును దాఖలు చేశారు. ట్రంప్ కంపెనీ తమ ఆస్తుల విలువను అధికంగా చూపించినట్లు అటార్నీ తన కేసులో ఆరోపించారు. బోనులో నిలబడి సమాధానాలు ఇచ్చే క్రమంలో జడ్జి అర్థర్ ఎన్గోరాన్ పలుమార్లు ట్రంప్‌ను మందలించారు. ఇది రాజకీయ సభ కాదని గుర్తు చేసి.. ఉపన్యాసాలు కట్టిపెట్టి అడిగిన ప్రశ్నలకు మాత్రమే క్లుప్తంగా సమాధానమివ్వాలంటూ పదే పదే సూచించారు. అయినాసరే, ట్రంప్ మాత్రం తన వైఖరిని మార్చుకోలేదు. అసిస్టెంట్ అటార్నీ జనరల్ కెవిన్ వాలెస్ అడిగిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ జవాబులిస్తుండడంతో జడ్జి అసహనానికి గురయ్యారు. అంతేకాదు, మీ క్లయింట్‌ను నియంత్రించాలంటూ ట్రంప్ తరపు లాయర్లకు సూచించారు.


38 కేసులు ఉన్న దొంగోడు
10 ఏళ్లుగా బెయిల్‌పై ఉన్న నేరగాడు
బాబాయ్ నీ లేపేసిన హంతకుడు
iTDP
Communicate - Coordinate - Conquer